# ఎలీషా యొక్క పరిచర్య నందు ఆశీర్వాదము మరియు శాపము

**1.** మన రాకపోకల యందు దేవుడు మనల్ని కాచుకునియున్నందుకు, దేవుని ఆశీర్వాదమును మనపై ఉంచినందుకు, లోకముతో మనము కలుసుకొనకుండా మనలను భద్రపరచినందుకు మనము ప్రభువును స్తుతించుదాము... (స్తోత్రం... స్తోత్రం..) లోకంలో ఎంతో మంది ప్రజలు మరణించియున్నారు. దేవుడు మనలను భద్రపరచి, మనకు మార్గదర్శిగా ఉండి నడిపించియున్నారు. ఆకలి వలన ఎంతో మంది మరణించియున్నారు. వ్యాధుల వలన, భూకంపముల వలన కొంత మంది కొన్ని ప్రమాదముల వలన మరణించియున్నారు. కొంత మంది నరకబడి, చంపబడ్డారు. ఈ విధముగా... ఇంకా కొంత మంది యాక్సిడెంట్‌లో మరణించియున్నారు. కాని, ప్రభువు ఈ విధమైనటువంటిది ఏదీ మనకు జరుగకుండా, ప్రభువు గడచిన 7 దినములుగా మనలను పోషించినందుకు, మనకు పరిశుభ్రమయినటువంటి నీటిని, గాలిని, సూర్యుని వెలుగును ఇచ్చినందువలన, ప్రతి బలహీనత నుండి, వ్యాధి నుండి, సాతాను యొక్క బలహీనత నుండి మనలను అలసిపోకుండా, అత్యున్నతముగా దేవుడు మనలను జయముతో నడిపించినందులకు ప్రభువుకు కృతజ్ఞతలు చెబుదాము.

**2.** మనము మార్గములో వెళ్ళునపుడు, వచ్చునపుడు ఏ యాక్సిడెంటు జరుగకుండా మనలను కాచుకునియున్నాడు. దేవుడు మనలను కాచుచున్నందు వలన ప్రభువును మనము స్తుతించుదాము. (స్తోత్రం.. స్తోత్రం..) యుగయుగములుగా

తండ్రి యొక్క తలంపులో దాయబడినటువంటి రహస్యములు మనకు బయలుపరచి, ఈ దినములలో యేసు క్రీస్తు యొక్క రక్తము ద్వారా మనలను రక్షించి, ఈ దినములలో దేవుడు మరలా ఒక మాంస శరీరములో బయలుపరచబడి.. క్రీస్తు బ్రెన్‌హాముగా వచ్చి,మనలను విమోచించినందు వలన, ఈ యొక్క చివరి దినములలో దేవుడు మరలా మాంస శరీరములో బయలుపడి, విమోచింపబడిన మనలను ఎత్తబడుటకు సిద్ధపరుస్తున్నాడు.

**3.** క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలను విప్పి **6** వేల సం॥లుగా సాతాను పెట్టినటువంటి ఆ మరణపు కట్లను తీసివేసి, మరణపు పంజరమును పగులగొట్టి, దేవుడు మనకు విడుదలను తెచ్చియున్నాడు. క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలను విప్పి, సకల శత్రువును, ప్రతి వ్యాధిని, బలహీనతను, సాతానును, పాతాళమును, మన పాదముల క్రింద వేసినందు వలన, క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలను విప్పి, ఆదాము కోల్పోయినటువంటి ఆ సామర్థ్యమును, పుత్ర స్వీకార శక్తిని అధికారాన్ని మనకు ఇచ్చినందువలన, ఈ దినములో క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలు విప్పినందు వలన, పుత్ర స్వీకార అధికారమును, ఈ దినమున పరలోకము లోను, భూలోకము లోను సకల అధికారమును నాకు, నీకు ఇచ్చియున్నాడు.

**4.** ఈ యొక్క అధికారము వలన... క్రీస్తు బ్రెన్‌హాము నామములో భూమిని, ఆకాశమును, సముద్రమును, నేలను కదిలింపబోవుచున్నందుకు, క్రీస్తు బ్రెన్‌హాము నామమును గూర్చి హీనముగా మాట్లాడు ప్రతి ఒక్క నాలుక ఖండింపబడునటువంటి సమయమునందు, ముఖ్యముగా గేలి పరిహాసము చేసినవారు, సత్యమును చూచిన వెంటనే భయముతో, వణుకుతో.... దేవుడు.... (టేపు స్పష్టముగా లేదు.)

**5.** క్రీస్తు బ్రెన్‌హాము నామములో అగ్ని పడబోవుచున్నది! క్రీస్తు బ్రెన్‌హాము నామము వలన ప్రజలపైన అగ్ని పడబోవుచున్నది. క్రీస్తు బ్రెన్‌హాము నామములో కోల్పోయిన అవయవములు సృష్టింపబడబోవుచున్నవి. క్రీస్తు బ్రెన్‌హాము నామములో గ్రుడ్డి వారు చూడబోవుచున్నారు, క్రీస్తు బ్రెన్‌హాము నామములో చెవిటి వారి చెవులు

తెరువబడబోవుచున్నవి. కుష్ఠ రోగులు క్రీసు్బ్రెన్హామ్ నామములో స్వస్థపరచబడబోవుచున్నారు. క్రీస్తు బ్రెన్హామ్ నామములో మరణించిన వారు పునరుత్థానం పొందబోవుచున్నారు. క్రీస్తు బ్రెన్హామ్ నామములో చరిత్ర ఇంత వరకు చూడనటువంటి గొప్ప కార్యములు జరుగబోవుచున్నవి. కాబట్టి, ఏ కాలము నందు, ఏ మనిషికి ఇవ్వనటువంటి భాగ్యమును దేవుడు మనకు ఇచ్చియున్నాడు. కాబట్టి మనము ప్రభువును స్తుతించుదాము. (స్తోత్రం... స్తోత్రం..)

**6.** వేల నాలుకలు ఉన్నా మనకు.. ప్రభువును స్తుతించుటకు చాలవు ఆయన మన కొరకు చేసిన మేలులను స్తుతించుటకు చాలవు. ఆయన మన కొరకు చేసిన మేలులను మనము ఎంచలేము. మారని దేవాడా! పరలోకపు మహత్తరమైన దేవుడా! మేము మిమ్మల్ని స్తుతించుచున్నాము. ఈ మంచి సమయము కొరకు మిమ్మల్ని స్తుతించుచున్నాము.

**7.** ఈ ఉదయము మీ యొక్క కృపను మాకు చూపించియున్నారు. ఈ లోకము నందు ఇది ఒక సాధారణమయినటువంటి సంఘముగా ఉన్ననూ, చూచుటకు ఇది ఒక పేద సంఘమయిననూ, దీనిని ఒక గొప్ప సంఘముగా చేసియున్నారు. ఓ! ఈ యొక్క సంఘమును లేపుటకు దేవుడు ఆరు వేల సం॥లుగా పనిచేసియున్నాడు. ఈ సంఘమును లేపుటకే దేవుడు యేసు క్రీస్తుగా వచ్చి మరణించియున్నాడు. ఈ సంఘమును లేపుటకే క్రీస్తు బ్రెన్హామ్ముగా దేవుడు బయలుపరచుకొని, ముద్రలు విప్పి, మనలను విమోచించియున్నాడు

**8.** ఓ! ఈ యొక్క చిన్న మందను లేపుటయే దేవుని యొక్క ఉద్దేశముగా ఉన్నది. జగత్తు పునాది వేయబడక మునుపే, ఈ చిన్న మందను లేపుటయే దేవుని ఉద్దేశముగా ఉన్నది. ఈ లోకము సృష్టింపబడక మునుపే ఈ యొక్క ఆలోచనను ఆయన కలిగియున్నారు. ఈ యొక్క చిన్న మందలో దైవత్వము పరిపూర్ణమగుట కొరకు, ఈ యొక్క పేద ప్రజలలో, ఈ చిన్న గుడారము నందు పరలోకపు దేవుడు తనను మరుగు చేసుకొనుటకు, ఈ దినములలో ఈ యొక్క చిన్న గుడారము నందు,

సాధారణ పేద ప్రజల యందు తనను తాను మరుగుచేసుకొని... పరిశుద్ధులు, పరిశుద్ధ దూతలు ఇక్కడ ఉన్నారు. మన ప్రభువయిన దేవుడే ఇక్కడ, మా తోను, మాలోను ఉన్నారు. దానిని బట్టి మిమ్మల్ని స్తుతిస్తున్నాము ప్రభువా!

**9.** ప్రభువా! మీ యొక్క పిల్లలను ఆశీర్వదించండి. మమ్మల్ని తీసుకుని వచ్చి ఇక్కడ సమకూర్చినందుకు స్తోత్రములు! ఇంకా ఆలస్యముగా వచ్చుచున్నటువంటి కొంత మందిని ఇంకా భయభక్తుల లోనికి వచ్చి, సమయమునకు వచ్చునట్లుగా చేయండి. ఈ సమయము నందు ఎక్కడెక్కడ కూడి. ఆరాధించుచున్నారో, వారందరినీ ఆశీర్వదించండి. క్రీస్తు బ్రెన్‌హాము నామములో వారు ఆశీర్వదింపబడునుగాక! క్రీస్తు బ్రెన్‌హాము త్వరలో లోకమునకు బయలుపడునట్లుగా చేయబోవుచున్నందుకు మిమ్మల్ని స్తుతించుచున్నాము. మమ్ములను కాచుకొనండి. ఈ ఆరాధనను ఆశీర్వదించండి. క్రీస్తు బ్రెన్‌హాము నామములో వేడుకొనుచున్నాము తండ్రీ. ఆమెన్! దయచేసి కూర్చోండి.

**10.** క్రీస్తు బ్రెన్‌హాము నామమునకు స్తోత్రము కలుగునుగాక! ప్రభువు మిమ్మును ఆశీర్వదించునుగాక! మనము ఎంతో విశేషమయినటువంటి సమయములో ఉన్నాము. గడిచిన వారము కంటే ఇది విశేషమయినటువంటి సమయము. ఈ రోజున అనుకులు సంఘమునకు 10 గం॥ల ముందే వచ్చియున్నారు. దేవుడు వారిని ఆశీర్వదించును గాక! కాని కొంతమంది 10 గం॥ల తరువాత వచ్చియున్నారు. ఇది ఎంతో బాధాకరమైనది.

**11.** ఎవరయినా సరే ఇక నుండి ఆలస్యముగా రాకూడదు. వెంటనే గేటు వేసేస్తాము. ఎవరయినప్పటికీ గేటు తోసుకొని లోపలికి రాకూడదు. దానిని నేను చేయబోవుచున్నాను. కాబట్టి, చిత్తూరులో ఉన్నవారికి కొంత కృప ఉన్నది. కాని చిత్తూరులో ఉన్నటువంటి ప్రజలు వేలూరులో ఉన్నవారి కన్నా ముందుగా వచ్చుచున్నారు. వారిని నిజముగానే ప్రభువు ఆశీర్వదించును గాక! కాని వేలూరు నందు ఉన్నవారు త్వరగా రావడము లేదు. వారు త్వరగా రావడము వలన వారు దేవునికి దగ్గరగా ఉన్నారు. అది సంఘము యొక్క క్రమశిక్షణ.

**12.** ఈ వ్యభిచార సంతతికి, మనము జీవము గల దేవుని యొక్క జీవము గల సంఘము అని మనము లోకమునకు చూపించుటకు మనము ప్రయత్నించుచున్నాము. యేసు క్రీస్తు నామమును మాత్రము తీసుకొని ఆయన వ్యామును తిరస్కరించినటువంటి క్రైస్తవ లోకమునకు యేసు క్రీస్తు వాక్యమును విశ్వసించు, ఆయన నామములో ప్రార్థన చేయునటువంటి జీవము గల ఒక సంఘము ఉన్నదని ఈ లోకమునకు చూపించవలెనని నేను కోరుకొనుచున్నాను.

**13.** ఓ! ఈ సహోదరుడు ఎంతో కఠినముగా ఉన్నాడే... నేను కఠినముగా ఉంటాను. ఇంకా కఠినముగా ఉంటాను. కాబట్టి ఆ సమయము వచ్చియున్నది. సంఘము యొక్క క్రమశిక్షణ! నిశ్చయముగా అన్నింటినీ త్యాగము చేసి దానిని మనము పట్టుకొనవలెను. సంఘ క్రమశిక్షణ కొరకు అన్నింటినీ త్యాగము చేసి.. సంఘ క్రమశిక్షణ... కాబట్టి మొదటి కార్యమేమిటంటే పది గం॥ల లోపు రండి.

**14.** కాబట్టి, సిద్ధపడండి! పాత నిబంధన సమయములో వారికి విశ్రాంతి దినము ఎప్పుడు? చెప్పండి. శనివారము! అప్పుడు శుక్రవారము ఏమి దినము? బైబిల్ లో వ్రాయబడియున్నది. చెప్పండి! శనివారము విశ్రాంతి దినము. శుక్రవారము విశ్రాంతి దినమునకు ముందు రోజు సిద్ధపాటు దినము. విశ్రాంతి దినమునకు సిద్ధపరచు దినము. విశ్రాంతి దినము ఆచరించుటకు శుక్రవారమే వారు సిద్ధపడతారు. వారు ఏమి చేసియున్నారు? శనివారము విశ్రాంతి దినము. శుక్రవారము విశ్రాంతి దినమునకు ముందు రోజు సిద్ధపరచు దినము. విశ్రాంతి దినమును ఆచరించుటకు, ఆ ముందు రోజు అయిన శుక్రవారము ఆయత్తపరచు దినము. వారు ఆ విధముగా చేసేవారు.

**15.** ఈ దినములందు, ఇంకా 7 వ రోజు విశ్రాంతి దినమను ఆరాధించు వారున్నారు. సెవెంత్ డే ఎడ్వంటిస్ట్ వారు. వారు క్రైస్తవులలో భాగమే. కాని వారికి శనివారము విశ్రాంతి దినము. “సెవెంత్ డే ఎడ్వంటిస్ట్” మీలో ఎంత మంది వారిని గూర్చి వినియున్నారు? 7 వ రోజు విశ్రాంతి దినము పాటించువారు. వారు

వేలూరులో కూడా ఉన్నారు. ఆ కాలేజి బస్టాపు టర్నింగ్‌లో ఉన్నారు. లోకమంతా వారు ఉన్నారు. ఇండియాలో పూనెలో వారి హెడ్‌క్వార్టర్స్ ఉన్నది. వారు ఎక్కడయినా ఉద్యోగం చేయవలెనంటే, ముందుగానే శనివారము సెలవు ఎక్కడిస్తారో అడిగి, అక్కడకు వెళ్ళి వారు పని చేస్తారు. ఆ రోజున వారికి సెలవు ఇవ్వకపోతే, వారు ఆ ఉద్యోగానికి వెళ్ళరు. ఎందుకంటే వారికి శనివారము సెలవు లేదు కాబట్టి. వారు అడుగుతారు! శనివారము సెలవు అయితేనే నేను వస్తాను అని.

**16.** సహోదరుడా! వారి ప్రక్కన మనల్ని మనము ఉంచుకొనుటకు కుదరదు. వారు ఎత్తబడుటలో రాలేరు. సెవెన్త్ డే అడ్వెంటిస్టులు అది ఒక దెయ్యమని క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు. చూశారా! వారు ఎంతగా మోసగించబడ్డారు. కాని వారు ఎంత నిజాయితీగా ఉన్నారో చూడండి. వారు ఒక అబద్ధమును నమ్ముచున్నారు. కాని వారు చూడండి, శనివారము సెలవు ఇవ్వకపోతే, వారు అక్కడ ఉద్యోగము చేయరు. వారే ఆ విధముగా ఉంటే, నీవు జీవము గల దేవుని యొక్క పూర్తి జీవమును పొందినవాడవైన నీవు ఎంత వైరాగ్యముగా ఉండాలి?

**17.** సహో॥ యెహోషువా, ఆయన ఉండుట ఎంతో సంతోషము! అనేక చోట్ల ఆయనకు పని దొరికింది, కాని ఆయన ఆదివారము సెలవు ఇస్తానంటేనే ఆ పనికి వెళ్తారు. లేదంటే వెళ్ళరు. ఈ దినమున దేవుని ఎదుట మీరు ఆ వైరాగ్యమును చూపించవలెను. కాబట్టి, ఈ దినములలో మీరు సంఘమునకు సమయానికి రండి. ఇదే మీకు ఆఖరి హెచ్చరిక! ఈ విధంగా మళ్ళీ మళ్ళీ చెబుతాను అనుకోవద్దు. కాబట్టి **10** గం॥లకు లోపలికి రాకపోతే రావద్దు! ఇంకా మరలా చెప్పను. ఈ విధముగా మరలా చెప్పబోవుట లేదు. నేను దాన్ని గూర్చి చర్య తీసుకుంటాను.

**18.** కాబట్టి, ఒక కూటమి ప్రజలు నాకు అవసరము లేదు. వాక్యమునకు అప్పగించుకొనిన ఇద్దరు ముగ్గురు చాలు. **10** గం॥లకు అందరూ ఉండవచ్చు. నీవు ఉండగలవు. **10** గం॥లకు రావలెను అనుకుంటే అందరూ రాగలరు. సహో॥ దేవిడ్ ఇక్కడ ఉన్నారు. నేను ఎంతో సంతోషముగా ఉన్నాను. నేను

రావడానికంటే ముందుగానే ఆ అమ్మ ఇక్కడ ఉంటుంది. దేవుడు ఆమెను ఆశీర్వదించునుగాక. కాబట్టి నేను ఇకనుండి చాలా కఠినముగా ఉండబోవుచున్నాను. సంఘమునకు వచ్చి హాజరు వేయించుకొని మరలా టాయ్‌లెట్‌కు... అలా బయటకు వెళ్తూ ఉంటారు. ఎవరూ ఏ సహోదరులు కూడా మధ్యలో బయటకు వెళ్ళకూడదు.

**19.** వచ్చే వారము నుండి ఆ పనులు ఏమయినా ఉంటే ఆరాధనకు ముందు చేయండి. తరువాత, ఆరాధనకు తరువాత చేయండి. కాని ఇప్పుడు, ఎవరైనా త్వరగా వెళ్ళవలెనంటే ముగించిన తర్వాత త్వరగా వెళ్ళిపోండి. కొంతమంది త్వరగా వెళ్ళవలసి ఉంటుంది. వారు త్వరగా వెళ్ళిపోవచ్చు. కాని, సంఘమునకు వచ్చి, మరలా కొన్ని కార్యముల కొరకు మరలా బయటకు వెళ్ళడము. అలా చేయకూడదు.

**20.** కాబట్టి, మనము ఎంతో జాగ్రత్తగా ఉండవలెను. దేవుడు కదలాడుట ప్రారంభించియున్నాడు. మీరు జ్ఞానము గలవారిగా ఉంటే మీరు అర్థము చేసుకొనగలరు. సంఘములో క్రమశిక్షణ అవసరము. వేలూరులో ఉండేవారు ఖచ్చితముగా **10** గం॥ల లోపే ఇక్కడ ఉండాలి. లేదంటే రావద్దండి. కాబట్టి, నేను త్వరగా వచ్చి, **10:5** లేదా **10:10** కు నేను గేటు వేసేస్తాను.

**21.** వేలూరు కాకుండా బయటి నుండి వచ్చేవారికంటే తెరువబడుతుంది. నేను దానిని ఆలస్యము చేయను. కాబట్టి, మీరు చెప్పవచ్చు, ఆయన గేటు వేస్తే ఏమవుతుంది అని. ప్రభువు ఏమి చెప్పారో తెలుసా. ఇక్కడ గేటు వేస్తే, పరలోకములో గేటు వేయబడుతుంది. నేవు భూలోకములో ఏది కడతావో అది పరలోకములో కట్టబడుతుంది. ఏది తెరుస్తావో అది తెరువబడుతుంది. నాకు చిన్నమంద చాలును. నిజముగా దేవుని ప్రేమించువారు, కపటస్తులు నాకు వద్దు.

**22.** కాబట్టి, ఈ సందేశము ఇక్కడ మాత్రము కాదు. క్రీస్తు బ్రెన్‌హామును ఆరాధించు ప్రతి సంఘములోనికి ఈ సందేశము వెళ్ళుచున్నది. కాబట్టి ఇక్కడ ఏమి జరుగుచున్నదో, అదే విధముగా చెన్నై లోను, జరుగవలెను, పట్టాభిరామ్ లోను జరుగవలెను, తిరుచ్చి, బెంగుళూరు లోను జరుగవలెను. ఒరిస్సా, బార్బెలు, రూర్కెలా లోను జరుగవలెను.

**23.** ఎవరయినా సంఘకూడికలో లేరా.. కుటుంబము మాత్రము ప్రార్థించుకుంటున్నారా? ఢిల్లీ, బొంబాయి, మస్కట్, ఇక్కడ కుటుంబములుగా మాత్రమే ప్రార్థిస్తున్నారు. సంఘము లేదు. మీరు కూడా ఈ యొక్క సమయములో 10 గం॥లకు కూడుకొని కుటుంబముగా ప్రార్థించండి. ప్రార్థించు చోటుకు ఇంటి నుండి ఆలస్యముగా రావద్దు. కొంత మంది ఈయన ఇన్ని రోజులుగా బాగానే ఉండి, ఈ రోజు నుండి ఇంత స్ట్రిక్ట్‌గా అయ్యాడేంటి అనవచ్చు. ఇప్పుడు సంఘము ఇంకొక ఘట్టము లోనికి వెళ్ళబోవుచున్నది. ఇప్పుడు సంఘము దేవుని యొక్క బలమైన సేనగా నిలబడబోవుచున్నది.

**24.** సైన్యములో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనటువంటి కార్యము. లోబడుటకు ఎంతో ముఖ్యమైన కార్యము. క్రమశిక్షణ! ఎంతో ముఖ్యమైనది. లోక ప్రజలు, సాధారణమైన సైన్యములో ఉన్న ప్రజలే ఆ విధంగా ఉంటే, అప్పుడు దేవుని జనులయినటువంటి మనమేవిధంగా ఉండవలెను, దేవుడు మనలను ఆయన యొక్క సైన్యముగా చేసినందుకు ప్రభువును స్తుతించుదాము. ఆమెన్! హల్లెలూయా! మనము దేవుని మహిమపరచుటకు 2,3 గీతములు పాడదాము.

**25.** ఇదిగో క్రీస్తు బ్రెన్‌హాము రాబోవుచున్నారు! ఆమెన్! మనము ఎందుకు సిద్ధముగా ఉండవలెను? క్రీస్తు బ్రెన్‌హాము అతి త్వరలో రాబోవుచున్నారు! క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకొనుటకు సిద్ధపడండి!! క్రీస్తు బ్రెన్‌హాము అతి త్వరలో రాబోవుచున్నారు! క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకొనుటకు సిద్ధపడండి!! ఆమెన్! దేవునికి స్తోత్రము!! " ఇదిగో క్రీస్తు బ్రెన్‌హాము రాబోవుచున్నారు" అందరూ కలిసి పాడండి. (సహో॥ థామస్ మరియు సంఘము కలిసి పాట పాడుచున్నారు.)

**26.** మనము పాడినటువంటి ఈ పాట మనకు అనుభవము కాబోవుచున్నది. ఈ దినముల లోని ఒక దినమున, అతి త్వరలో, మనమ క్రీస్తు బ్రెన్‌హామును ముఖాముఖిగా చూడబోవుచున్నాము. గ్లోరి టు గాడ్! ఈ దినము కొరకు 6 వేల సం॥ లుగా ఎదురుచూస్తున్నారు. అది ఇప్పుడు జరుగబోవుచున్నది. ఓ సహోదరుడా! నీవు చూడబోవుచున్నావు. ఓ సహోదరీ! నీవు చూడబోవుచున్నావు. అతి త్వరలో!

రోజులు లెక్కబెట్టబడుచున్నవి. ఓ! ఆ యెక్క దినము రాబోవుచున్నది.

**27.** ఇంతకు ముందు కంటే మరో ఏడు రోజులు ముందుకు వచ్చియున్నాము. మరొక ఏడు రోజులు ముందుకు రావడం వలన నేను ఎంతో సంతోషంగా ఉన్నాను. ఏడు కిలోమీటర్లు మనము దగ్గరగా వచ్చాము. ఈ దినములలో ఒక దినమున! ఓ సహోదరుడా! మన జీవితములో... నా దినములో క్రీస్తు బ్రెన్‌హామును నేను చూడబోవుచున్నాను. నేను నిశ్చయముగా దేవుని ముఖాముఖిగా చూడబోవుచున్నాను. కాని, యోబు చెప్పియున్నాడు, నా విమోచకుడు సజీవుడు, నేను చివరి దినములలో ఆయన్ను చూస్తాను అని చెప్పియున్నాడు. మరి ఎవరును కాదు. నా మట్టుకు నేనే చూచెదను. యోబు చెప్పి, నాలుగు వేల సం॥లు... అయిదు వేల సం॥లు గడిచిపోయాయి.

**28.** కాని ఈ సమయము నందు, ఓ సహోదరుడా! నా జీవితములో... నీ జీవితములో... ఈ దినములలో... ఓ! మనము చూడబోవుచున్నాము. అంతా ముగించబడినది. ఓ! అతి త్వరలో మనము క్రీస్తు బ్రెన్‌హామును చూడబోవుచున్నాము. ఎంత సంతోషకరమైనటువంటి సమయము!! దాని తరువాత మనకు బాధ లేదు, దాని తరువాత కన్నీరు లేదు, వ్యాధి లేదు. ఓ! నా ఛాతీలో నెప్పిగా ఉన్నదే. ఓ! నా కడుపు నెప్పిగా ఉన్నదే. ఓ! నాకు షుగర్ ఉన్నదే. ఓ! నా కళ్ళు సరిగా కనబడుట లేదు. ఓ! ఏమీ ఉండదు. మనము దానిని అనుభవించబోవుచున్నాము. ఓ! తల నెప్పిగా ఉన్నదే.

**29.** తల నెప్పి అక్కడ లేదు! ఓ దు:ఖము లేదు. ఓ! హృదయము భారముగా ఉన్నదే. ఓ! నాకు సమస్యగా ఉన్నదే. ఏ సమస్యా లేదు. హల్లెలూయా! హల్లెలూయా! దేవునికి స్తోత్రం. ఓ! ఆకలిగా ఉన్నదే! ఏమీ లేదు. ఓ! జనులు మనలను అసహ్యించుకొనుచున్నారే. వారు మనలను గేలి చేయుచున్నారే, సహవాసం చేయుట లేదే. కుటుంబములో సమాధానము లేదే. ఈ బాధలు ఏమియు లేవు. హల్లెలూయా! హల్లెలూయా! హల్లెలూయా! ఓ జీవితమంతా పడినటువంటి కష్టములన్నీ పోవుచున్నవి. అన్నిటినీ విడిచిపెట్టుచున్నాము.

**30.** ఓ! మనకు అద్భుతమయినటువంటి, మహిమకరమయినటువంటి భవిష్యత్తు. ఓ సహోదరుడా! ఓ సహోదరీ! దానిని కోల్పోవద్దు. నీవు ప్రతిదానినీ, ప్రతిదానినీ త్యాగము చేయి. స్నేహితులను కోల్పోతారా, కోల్పోండి. దేనినయినా కోల్పోండి. కాని ఆ రాబోవుదానిని మాత్రము కోల్పోవద్దు. ఆ ఎత్తబడుటకు ముందు సమస్తమును త్యాగము చేయండి. ఆమెన్! ఆమెన్! హల్లెలూయా!

**31.** ఓ సహోదరుడా! నీకు చెప్పినటువంటిది పూర్తిగా సత్యము. ఓ సహోదరీ! నీకు చెప్పినటువంటి ప్రతిదియు సత్యము. ఓ! అతి త్వరలో క్రీస్తు బ్రెన్‌హామును మనము చూడబోవుచున్నాము. భయభక్తుల లోనికి రండి! యూదులకు శుక్రవారము సిద్ధపరచు దినము. మనకు శనివారము సిద్ధపరచు దినము. మనము ఆ విధముగానే సిద్ధపడుచున్నాము. నేను ప్రార్థన చేసియున్నాను. నేను త్వరగా సిద్ధపడతాను.

**32.** ఇంటిలో గ్యాస్ అయిపోయింది. ఒకే ఒక స్టవ్ ఉన్నది. ఒకే స్టవ్, స్నానము చేయవలెను, వంట చేయవలెను. అన్నీ చేయవలెను. ఇంకొక స్టవ్ రిపెయిర్ వచ్చినది. నేనే షాపు దగ్గరకు వెళ్ళి, కొన్ని సామాన్లను తీసుకుని వచ్చి, స్టవ్ ను రిపెయిర్ చేసి, దానిలో ఆయిల్ వేసి, అన్నీ రెడీ చేసియున్నాను. కాబట్టి, నా బట్టలన్నింటినీ నేనే ఇస్త్రీ చేసియున్నాను.

**33.** కాబట్టి, ఎందుకు? నేను దేనిని చెప్పుచున్నానో. దానిని చేయుటకు ఇష్టపడుచున్నాను. మిమ్మల్ని సిద్ధపడండి అని చెప్పి, నేను సిద్ధపడకుండా ఉండుట లేదు. ఎందుకు? ఏ విధముగానయినా నేను ఎత్తబడుటలో వెళ్ళవలెను. నేను చూచి, సంతోషించునది నాకు దూరము కాకూడదు. ప్రియులారా! భయభక్తుల లోనికి రండి. భయభక్తుల లోనికి రండి. శనివారమే సిద్ధపడండి. దేవుడు మిమ్మల్ని దీవించును గాక! హల్లెలూయా! హల్లెలూయా!

**34.** ఇదిగో క్రీస్తు బ్రెన్‌హాము మహిమలో రాబోవుచున్నారు. మనము ఆర్భటిస్తూ ఆయనకు మహిమను చెల్లించుదాం. (సహో॥ థామస్ మరియు సంఘము పాట పాడుచున్నారు) హల్లెలూయా! ఓ సహోదరుడా! లోకములో కొన్ని కోట్ల

మంది జనులున్నారు. దేవుడు వారిని సిద్ధపరచలేదు. నిన్ను సిద్ధపరచుచున్నాడు. నీవు సిద్ధపడి రాలేదా, నీవు ప్రక్కకు నెట్టివేయబడతావు. నీవు జీవితమంతా కన్నీరు విడచినా, నిజముగా... ఎంతగా హెచ్చరించాలో, అంతగా హెచ్చరించుచున్నాను. హల్లెలూయా!

**35.** ఇంకొక పాటను మనం పాడదాము. నాటుగవ పాట " విమోచకుడి స్వరము.. నన్ను ప్రేమించువాడి స్వరము" ఆ యొక్క విమోచకుని శబ్ధాన్ని ఈ దినమున మనము వినుచున్నాము. లాజరూ! లేచి బయటకు రా! అని పలికిన శబ్ధము.. అక్కడ చనిపోయినటువంటి చేపను ప్రాణముతో లేపినటువంటి, ఆ శబ్ధము.. కుష్ఠ రోగులను స్వస్థపరచిన ఆ స్వరము... ఆది యందు సూర్యుడు కలుగునుగాక! అని సూర్యుడిని సృష్ఠించినటువంటి ఆ స్వరము.. ఓ నక్షత్రములారా! చంద్రుడా! అని వాటిని సృష్ఠించినటువంటి ఆ స్వరము.. ఆ స్వరము ఇప్పుడు ధ్వనిస్తూ ఉన్నది. ఆ స్వరాన్నే ఇప్పుడు మీరు వినుచున్నారు.

**36.** కాబట్టి, మీరు జ్ఞానిగా ఉంటే, మీరు అర్ధం చేసుకొనగలరు. మనిషిని చూడవద్దు. వాక్యమును చూడండి. ఆమెన్! ఆమెన్! ఉడుతలు కలుగునుగాక! అని ఉడుతలను సృష్ఠించినటువంటి ఆ స్వరము... కొలరడో పర్వతంపై మంచు తుఫాను ఆగిపోవునుగాక! అని ఆజ్ఞాపించినటువంటి ఆ స్వరము, రెండు వేల సం॥ లకు ముందు, శిష్యులు పడవ పై వెళ్ళుచున్నపుడు, తుఫాను వచ్చినపుడు, ఆ తుఫానును ఆపినటువంటి స్వరము.. అదే స్వరము కొలరడో పర్వతంపై మంచు తుఫానును ఆపినది. అదే స్వరము చనిపోయినటువంటి ఆ చిన్న చేపను జీవింపచేసినది. అదే స్వరము ఇప్పుడు పెండ్లికుమార్తెను సిద్ధపరచుచున్నది. ఆమెన్! ఆమెన్! ఆమెన్! గ్లోరీ దేవునికి స్తోత్రము! నాలుగవ పాట "విమోచకుని స్వరము.. నన్ను ప్రేమించినవాడి స్వరము."

( సహోదరుడు థామస్ మరియు సంఘము పాట పాడుచున్నారు. )

**37.** మనము లేచి, నిలబడి పరిశుద్ధ గ్రంథములో ఒక భాగము చదువుదాము. **2** రాజులు **2** వ అధ్యాయము **19** వ వచనము నుండి

*"అంతట ఆ పట్టణపు వారు ఈ పట్టణమున్న చోటు రమ్యమైనదని మా యేలినవాడైన నీకు కనబడుచున్నది గాని నీళ్లు మంచివి కావు అందుచేత భూమియు నిస్సారమైయున్నదని ఎలీషా అనగా, అతడు క్రొత్త పాత్రలో ఉప్పు వేసి నా యొద్దకు తీసుకుని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా, అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పు వేసి, యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ నీటిని నేను బాగా చేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును. భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఎలీషా చెప్పిన మాట చొప్పున ఆ నీరు మంచిదైయున్నది. అక్కడ నుండి అతడు బేతెలునకు ఎక్కి వెళ్ళెను, అతడు త్రోవను పోవుచుండగా బాలురు పట్టణములో నుండి వచ్చి బోడివాడా ఎక్కిపొమ్ము, బోడివాడా ఎక్కిపోమ్మని అతని అపహాస్యము చేయగా, అతడు వెనుకకు తిరిగి వారిని చూచి యెహోవా నామమును బట్టి వారిని శపించెను. అప్పుడు రెండు ఆడు ఎలుగుబంట్లు అడవిలో నుండి వచ్చి వారిలో నలువది యిద్దరు బాలురను చీల్చి వేసెను. అతడు అచ్చటి నుండి పోయి కర్మెలు పర్వతమునకు వచ్చి అచ్చట నుండి పోయి షోమ్రోనునకు తిరిగి వచ్చెను."* ఆమెన్ దేవునికి స్తోత్రము!

**38.** క్రీస్తు బ్రెన్‌హోము యొక్క సందేశము, పలుకబడిన వాక్యము నుండి కొంత భాగమును మనము చదివెదము.

అక్కడ పాత నిబంధన కాలము యొక్క ముగింపులో వచ్చినటువంటి గొప్ప అపోస్తలుడయిన పౌలు, పాత నిబంధన క్రొత్త నిబంధనకు ఛాయగా ఉన్నదని ఆయన చెప్పియున్నారు. **7**వ సంఘకాలము ముగింపులో వచ్చినటువంటి మహత్తరమైన ప్రవక్త బ్రెన్‌హోము, ఆయన ఈ విధముగా చెప్పియున్నారు. పాత నిబంధన క్రొత్త నిబంధనకు ఛాయగా ఉన్నది. కాని రెండు నిబంధనలు పాత నిబంధన, క్రొత్త నిబంధన అంతా ఈ కాలమునకు ఛాయగా ఉన్నది. అక్కడ పరిశుద్ధ గ్రంథములో కొన్ని భాగముల నుండి అనేక సత్యములను మనము తెలుసుకొనవచ్చును. "దీనికి చెవి యొగ్గుడి" అను వర్తమానము నుండి తీయబడిన ×భాగము.

**39.** ప్రార్థన చేసుకుందాము ఓ! మమ్మల్ని ప్రేమించు మా మంచి ప్రభువా! మీ యొక్క పరిశుద్ధమయిన సామర్థ్యము గల నామమును స్తుతించుచున్నాము. ఈ సమయమును బట్టి మిమ్మల్ని స్తుతించుచున్నాము. ఈ సమయములో జీవము గల దేవుడు మన మధ్య ఉన్నాడు. జీవము గల వాక్యమును మాకు ఇచ్చియున్నారు. మీ యొక్క వాక్యమును ఆశీర్వదించి మాకు ఇమ్ము. మా కొరతలను తీసివేసి, మమ్మల్ని శుద్ధీకరించి, ఓ ప్రభువా! మా మధ్య స్వతంత్రముగా కదలాడుదురుగాక!

**40.** మీరు మా మధ్య కదలాడకుండా చేసేటటువంటి ఆ కార్యములు తొలగించబడునుగాక! మా యొక్క హృదయములో నివాసము ఉంటానని మీరు వాగ్దానము చేసియున్నారు. ఓ! ఈ సమయములో మేము డబ్బు కొరకు ప్రార్థించడము లేదు సమాజములో ఒక స్థానం కొరకు ప్రార్థించడము లేదు. మా ప్రభువైన దేవుడు మా కొరకు రక్తము చిందించి, పరిపూర్ణ స్వతంత్రతను ఇచ్చినటువంటి ఈ యొక్క చిన్నమందలో మీరు కదలాడి, ఓ! ఈ యొక్క సమయములో మాకు పాత కాలపు ప్రార్థనా కూటమిని దయచేయుదురు గాక!

**41.** ఓ! ఈ యొక్క వేలూరు లోనే కాదు, మా మధ్య దేవుడు శక్తివంతముగా కదలాడి, ఈ సమయములో మాకు పాత కాలపు ప్రార్థనా కూటమిని దయచేయుము. ఈ సమయము నందు ఎక్కడెక్కడ క్రీస్తు బ్రెన్‌హాము నామములో ఆరాధించుచున్నారో, ఆరాధనకు వెళ్ళలేకుండా ఇంటి యందు ఎవరెవరు ఆరాధించుచున్నారో, వారందరినీ ఆశీర్వదించుము. మేము జీవించుచున్నటువంటి ఈ కాలమును, సమయమును ప్రతి ఒక్కరూ గ్రహించుదురు గాక!

**42.** ఓ! మాకు ఇవ్వబడినటువంటి ఈ చిన్నమంద ఈ లోకమునే విడిచిపెట్టి, మిమ్మల్ని కలుసుకోవడానికి సిద్ధపడే పెండ్లి కుమార్తె గా ఉండుటకు మమ్మల్ని సిద్ధపరచండి. అనుగ్రహించండి. ఇది మీ యొక్క చిత్తముగా ఉన్నందువలన, నిశ్చయముగా జవాబు మాకు ఇచ్చనందు వలన మిమ్మల్ని స్తుతిస్తూ ఈ యొక్క చిన్న విన్నపమును క్రీస్తు బ్రెన్‌హాము యొక్క నామములో వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమెన్!

ఆమెన్

**43.** దయచేసి కూర్చోండి. హల్లెలూయా! గ్లోరీ టూ గోడ్! జీవము గల దేవుని సన్నిధి మనతో ఉన్నది. దానిని బట్టి సంతోషిస్తున్నాము. జీవము గల దేవుని జీవము గల సన్నిధిని మనము కలిగియున్నాము. జీవము గల దేవుని మనము ముఖాముఖిగా చూడబోవుచున్నాము. మనము ఇప్పుడు జీవము గల దేవుని సన్నిధిలో ఉన్నాము. అతి త్వరలో మన దేవుడిని మనము ముఖాముఖిగా చూడబోవుచున్నాము. హల్లెలూయా! ఓ సహోదరుడా! నీ యొక్క హృదయము సంతోషించడము లేదా!! ఓ సహోదరీ! నీ యొక్క హృదయము సంతోషముతో తుళ్ళిపడడము లేదా!! ఆమెన్! ఆమెన్! హల్లెలూయా! గ్లోరీ టూ గాడ్! ( సహో॥ థామస్ మరియు సంఘము " ఐ హేవ్ ద వర్డ్" అను ఆంగ్ల పాటను పాడుచున్నారు.)

**44.** మనము జీవము గల దేవుని పిల్లలుగా ఉన్నాము. జీవము గల దేవుని యొక్క జీవము మనలో ఉన్నది. గ్లోరీ టు గాడ్! ముసలివాడనైన నా వైపు చూడండి. నేను ఏ విధముగా అరచుచున్నాను. ఇది నా శక్తి కాదు. నా బలము కాదు. జీవము గల దేవుని జీవము నాలో ఉన్నది. హల్లెలూయా! ముసలివాడే ఈ విధముగా అరిస్తే మీరు ఏ విధముగా అరవాలి? ( సహో॥ థామస్ మరియు సంఘము పాట పాడుచున్నారు.) హల్లెలూయా! దేవునికి స్తోత్రం!

**45.** లోకములోని ప్రతి ఒక్కరి హృదయము దేశాధ్యక్షులు మొదలుకొని, సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరి హృదయము... క్రీస్తు బ్రెన్‌హామ్ నామము యొక్క భయము చేత పీడింపబడి ప్రతి ఒక్క మోకాలు వణుకుతో క్రీస్తు బ్రెన్‌హామ్ నామములో మోకరించి, ప్రతి నాలుక క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని ప్రకటించునుగాక! ఓ! ఈ యొక్క కార్యము జరుగబోయే సమయము వచ్చియున్నది. ఓ! అతి త్వరలో అది జరుగబోవుటను మనము చూడబోవుచున్నాము. ఓ! మనము విశేషమయినటువంటి సమయములో ఉన్నాము.

**46.** నాలుగు వేల సం॥లుగా.. దేవుడు పరిశుద్ధ గ్రంథమును ఇచ్చి, ఈ పరిశుద్ధ గ్రంథమును ఇచ్చినటువంటి అదే దేవుడు ఈ సమయములో వచ్చి, ఈ

పరిశుద్ధ గ్రంధమును మనకు వివరించి చూపుచున్నాడు. ఏమిటి? ఎందుకు? ఓ సహోదరుడా! ఓ! దేవుడు వచ్చి, మన కొరకు వివరించి చెప్పుచున్నాడు. లేదంటే మనము దానిని గ్రహించలేము. దీనిని అర్ధము చేసుకొనలేము. కాబట్టి దేవుడు మనకు నేర్పుచున్నాడు.

**47.** ఈ దినములలో మనము పరలోకపు విశ్వవిద్యాలయములో ఉన్నాము. మన ఉపాధ్యాయుడు గొప్ప పరిశుద్ధాత్మ. అదే క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు. అపోస్తలుడయిన పౌలు చెప్పారు. పాత నిబంధన యందు ఉన్నది అంతా క్రొత్త నిబంధనకు ఛాయగా ఉన్నది. అని పౌలు చెప్పియున్నారు. అపోస్తలుడయిన పౌలు చెప్పిన విధముగా యేసు క్రీస్తు, ఈ లోకములో ఉన్న సమయము నందు, అది చరిత్రకు మధ్యాహ్నకాల సమయము.

**48.** కాబట్టి పాత నిబంధనలోని కార్యములు చూచినప్పుడు జరుగబోయే కార్యములకు అది ఛాయగా ఉన్నదని ఆయన కనుగొన్నాడు. ఈ కార్యములన్నీ ఇప్పుడు జరుగడానికి ఛాయగా ఉన్నాయి అని చెప్పియున్నారు. ప్రభువు పాత నిబంధనలో చెప్పబడినవి, క్రొత్త నిబంధనలో చెప్పబడినవి అన్నింటినీ ఈ దినములలో వివరించి చూపుచున్నాడు. పాత నిబంధనలో చెప్పిన కార్యములు, క్రొత్త నిబంధనలో చెప్పిన కార్యములు అన్నీ ఇప్పుడు ముగించబడుచున్నవి. ఈ ఏడవ ముద్ర యొక్క సమయము లోనే దేవుడు అన్నింటినీ నిజమైన కార్యముల లోనికి తీసుకుని వచ్చుచున్నాడు.

**49.** 7వ ముద్ర పగులగొట్టబడినపుడు, ఏమి జరిగినది? చెప్పండి. అరగంట సేపు నిశ్శబ్ధము. మిగతా ముద్రలను చూచినట్లయితే, గొర్రెపిల్ల ఒక్కొక్క ముద్రను పగులగొట్టినపుడు, అక్కడ ఒక దృశ్యము కనబడినది అని మనకు తెలుసు. గొర్రెపిల్ల మొదటి ముద్రను విప్పినప్పుడు, ఒక తెల్ల గుర్రము వచ్చినది. దాని మీద ఒకడు విల్లుపట్టుకొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీటము ఇవ్వబడినది. అతడు జయించుచు, జయించుచుటకు బయలువెళ్ళాడు. ఇది మొదటి ముద్ర. రెండవ ముద్ర పగులగొట్టినపుడు, ఒక ఎర్రని గుర్రము వచ్చినది. మూడవ ముద్ర గల

విప్పినప్పుడు, ఒక నల్లని గుఱ్ఱము. నాలుగవ ముద్ర విప్పినప్పుడు పాండుర వర్ణము గల గుఱ్ఱము.

**50.** గొఱ్ఱెపిల్ల ఒక్కొక్క ముద్రను విప్పినప్పుడు, అక్కడ మనము టి.వి లో చూస్తున్న విధముగా, ఒక దృశ్యము అక్కడ కనబడుచున్నది. ఒక సినిమా మనము చూచుచున్నపుడు, అది ఫిల్మ్ (రీలు) తెగిపోగానే ఏమి జరుగుతుంది? ఆ స్క్రీన్ అంతా తెల్లగా మారిపోతుంది. అదే విధముగా ఆరు ముద్రలు విప్పినప్పుడు, ఒక్కొక్క దృశ్యము కనబడినది. అంతా దేవుడు తన కార్యములను బయలుపరుచుచూ వచ్చియున్నాడు. కాని, ముద్రలన్నీ రూపములలో ఉన్నవి.

**51.** దేవుడు కొన్ని రూపములను చూపించి, వాటియందు దేవుని మర్మములను దాచియుంచాడు. కాని, 7వ ముద్ర విప్పబడిన వెంటనే, అక్కడ ఏ దృశ్యము లేదు. అర్ధ గంట సమయము నిశ్శబ్ధముగా ఉన్నది. అవే మరుగుచేయబడి మర్మములు (దాచబడిన మర్మములు) అదే దేవుని యొక్క హృదయములో ఉన్నటువంటి మర్మములు... ఆ మర్మము వచనము ద్వారా చెప్పబడలేదు. రూపములో చూపించబడలేదు.

**52.** పరిశుద్ధగ్రంథములో ఎన్ని విధములయినటువంటి మర్మములున్నవి? *"అయ్యలారా! ఇదేనా ఆ సమయము?"* అను వర్తమానములో మనము చదివియున్నాము. మూడు రకముల రహస్యములు పరిశుద్ధ గ్రంథములో ఉన్నవి. అవి ఏమిటో చెప్పండి చూద్దాము! " ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారుల మర్మము యొక్క బయలుపాటు" (ఆంగ్ల పుస్తకము) అను పుస్తకము నందు.. వ్రాయబడిన మర్మములు, గుర్తుల ద్వారా ఇవ్వబడిన మర్మములు వ్రాయబడని మర్మములు. వ్రాయబడిన మర్మములలో రెండు ఉన్నవి. ఒకటి రూపములు, దృశ్యములలో ఇవ్వబడిన రహస్యములు ఇంకొకటి ఏమీ లేదు.... వ్రాయడము లేదు, రూపములు లేవు, ఏమియు లేవు.

**53.** కాబట్టి, ఇప్పుడు నా చేతిలో ఏమి ఉన్నది? దాని పైన కొబ్బరి నూనె అని వ్రాయబడియున్నది. కొబ్బరి నూనె అని వ్రాయబడియున్నది కాని కొబ్బరిని

చూడలేదు(అతను). కాని, దాని మీద ఉన్న పేరును బట్టి అది కొబ్బరి నూనె అని (అతను) తెలుసుకుంటాడు. దాని లోపల నీటి వలె ఏదో ఉండి ఆడుచున్నది. దానిపైన కొబ్బరి నూనె అని వ్రాయబడియున్నది. ఆ కొబ్బకాయను మనము చూడలేదు. అయినా, దానిలో ఏమున్నది? కొబ్బరినూనె ఉన్నది. అది వ్రాయబడిన మర్మము. దానిలో కొబ్బరినూనె ఉన్నది. అది ఎవరికీ తెలియదు. అది వ్రాయబడిన మర్మము. తరువాత అది (రూపములు) గుర్తులలో ఇవ్వబడిన మర్మము.

**54.** మరొక డబ్బా ఉన్నది. దానిపైన కర్జూర ఫలము బొమ్మ వేసి అక్కడ పెట్టబడి ఉన్నది. అతను ఏమి చేసియున్నాడు... ఓ! దీనిలో ఫలములున్నవి. ఓ! లోపల ఏమున్నది?... అక్షరములలో వ్రాయబడియున్నది, ఇక్కడ ( చేతిలో కొబ్బరినూనె డబ్బా ఉన్నది). ఆ డబ్బాలో ఉన్నది మాత్రము రూపములు వేయబడియున్నది (ఖర్జూర ఫలము).

**55.** అక్కడ చేపల డబ్బా ఉన్నది. అక్కడ దానిపైన ఒక రకమైనటువంటి చేప బొమ్మ దానిపై వేసియున్నది. ఆ డబ్బాలో చేపలు ఉన్నవి. ఇక్కడ అక్షరములు వ్రాయబడియున్నవి. (కొబ్బరినూనె డబ్బా) ఇది వ్రాయబడిన రహస్యము. అది వచ్చి రూపము దానిపై వేయబడియున్నది. అది గుర్తులలో రహస్యము వ్రాయబడియున్నది. అంతా రహస్యమే. వ్రాయబడిన మర్మము, రూపము ద్వారా ఇవ్వబడిన మర్మము. ఆ రూపములు(గుర్తుల) ద్వారా ఇవ్వబడిన మర్మమే ముద్రల మర్మము.

**56.** ముద్ర పగులగొట్టిన వెంటనే ఒక తెల్ల గుర్రము వచ్చినది. దానిపై ఒకడు ఎక్కి వెళ్ళుచున్నాడు. చేతిలో విల్లు పట్టుకొనియున్నాడు. అతను జయిస్తూ, జయించుటకు వెళ్ళుచున్నాడు. అతనికి ఒక కిరీటము ఇవ్వబడినది. ఆ తెల్ల గుర్రము గూర్చి ఎవరికీ తెలియదు క్రీస్తు బ్రెన్‌హామ్ వచ్చి, చెప్పు వరకూ. రెండు వేల సం॥లుగా ఈ యొక్క రహస్యము ప్రకటన గ్రంధములో ఉన్నది. అక్కడ ఆ తెల్ల గుర్రము గూర్చి చెప్పుచున్నారు. దానిపై ఎక్కి వెళ్ళువారు ఎవరో తెలియదు. అతని చేతిలో కేవలము విల్లు మాత్రమే ఉన్నది. అంబు లేదు. జయించుటకు, జయిస్తూ

వెళ్ళుచున్నాడు. అతనికి ఒక కిరీటము ఇవ్వబడినది. కాబట్టి, ఇదే గుర్తుల ద్వారా ఇవ్వబడిన మర్మము.

**57.** జాగ్రత్తగా గమనించండి, వ్రాయబడిన మర్మము, గుర్తుల ద్వారా ఇవ్వబడిన మర్మము, తరువాత వచ్చి, 7వ ముద్ర యొక్క మర్మము. అర్ధ గంట సమయము అంతా నిశ్శబ్ధముగా ఉన్నది. నిశ్శబ్ధముగా ఉన్నది... అంతా.... మరుగుగా ఉన్న రహస్యము. ఈ అరగంట సమయము. అదే 7వ ముద్ర సందేశము. 7వ ముద్ర అరగంట నిశ్శబ్ధము. ఎప్పుడయితే క్రీస్తు బ్రెన్‌హామును ఏడుగురు దూతలు కలుసుకొనియున్నారో, అప్పటి నుండి, 7వ ముద్ర సందేశము యొక్క సమయము. క్రీస్తు బ్రెన్‌హాము లోకము లోనికి వచ్చినప్పటి నుండి 7వ ముద్ర యొక్క సమయము ఆరంభమయినది. మనము ఇప్పుడు 7వ ముద్ర యొక్క కాలములో ఉన్నాము. ఇప్పుడు పెండ్లికుమార్తె ఎత్తబడిన వెంటనే 7వ ముద్ర ముగించబడుతుంది.

**58.** కాబట్టి, ఇప్పుడు 7వ ముద్ర యొక్క సమయము నందు జరుగు సంభవములే నిజమయిన సంభవములు. 7 వ ముద్ర యొక్క కాలములో జరిగే కార్యములే దేవుడు సృష్టి ఆరంభము నుండి, ఆయన యొక్క తలంపులో దాచుకున్న కార్యములు. మిగతా కార్యములన్నియు... ఆది కాండము నుండి పాత నిబంధన, క్రొత్త నిబంధన అన్నింటి యొక్క నెరవేర్పు ఏమిటంటే, క్రీస్తు బ్రెన్‌హాము లోను, ఆయన వాక్యము ద్వారా రూపొందించబడినటువంటి సంఘము లోను నెరవేర్చబడుచున్నవి. కాబబట్టి, సహోదరుడా! సహోదరీ! అన్నీ ఎక్కడ నెరవేర్చబడుచున్నవనగా, క్రీస్తు బ్రెన్‌హాములోను, ఆయన వాక్యము ద్వారా రూపించబడుచున్నటువంటి సంఘములోను నెరవేర్చబడుచున్నవి.

**59.** సహోదరుడా! సహోదరీ! ఇది అర్థమగుచున్నదా? నిన్ను గూర్చి బయలుపరచడమే దేవుడు తన యొక్క తలంపులో దాచుకునియున్నాడు. క్రీస్తు బ్రెన్‌హామును, పెండ్లి కుమార్తెను, నిన్ను లేపడానికి... జగత్తు పునాది వేయబడక ముందు నుండి ఇది ఎవరికీ బయలుపరచలేదు. ఎవరికీ చెప్పలేదు. ఆరు వేల సం॥లుగా కార్యములు సంఘములో జరుగునట్లుగా చేసియున్నాడు. రాజులను

లేపియున్నాడు, రాజులను పడిపోయేలా చేసియున్నాడు. రాజ్యములు లేచే విధముగా చేసియున్నాడు. రాజ్యములు నాశనము అయ్యే విధముగా చేసియున్నాడు. కృంగిపోయినటువంటి వారిని పైకి లేపియున్నాడు. సింహాసనం మీద ఉన్నటువంటి వారిని క్రింద పడిపోయే విధముగా చేసియున్నాడు. రాజును చంపడానికి అనుమతించియున్నాడు. ఎక్కడో జీవించువాడిని తీసుకొని వచ్చి రాజుగా చేసియున్నాడు. ఇంటిలో వారిని బయటకు తరిమివేసియున్నాడు. వీధి ప్రక్కన ఉండేవారినందరినీ చేర్చియున్నాడు.

**60.** కొంత మందికి చెవియొగ్గలేదు(ప్రార్ధనకు). కొంత మంది కన్నీరు విడిచినపుడు ఆయన బదులిచ్చియున్నాడు. యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్న సమయము నందు, ప్రభువా! మీరెక్కడికి వెళ్ళినా, మీ వెనుకే వస్తాను అని అన్నారు. నీవు వెళ్ళి నీ ఊరిలో సాక్ష్యముగా ఉండు అని ఆయన చెప్పియున్నారు. ఇంకొక వ్యక్తిని ఆయన పిలిచారు, నేను వెళ్ళి నా తండ్రిని సమాధి చేసా వస్తానని ఆయన చెప్పియున్నారు. మృతులు మృతుల్ని పాతిపెట్టుకుంటారు. నీవు నా వెనుక రా! అని చెప్పియున్నారు.

**61.** ఒకాయన, ఆయన వెనుక వస్తాను అంటే, రావద్దు అన్నారు. మరొకాయన నేను రాను అంటే, నువ్వు రావాలి అంటున్నారు. ఇదంతా ప్రభువు చేసియున్నారు. ఇదంతా దేని కొరకు? ఇదంతా చివరి కాలములో క్రీస్తు బ్రెన్‌హామును, నిన్ను ఎత్తి చూపించుట కొరకు. దేవుడు తనను బయలుపరచుట కొరకు. ఇదంతా ముగించబడియున్నది.

**62.** ఇప్పుడు నిజమయిన కాలము వచ్చియున్నది. ఓ! నిజమయిన స్థితి లోనికి మనలను తీసుకొని వెళ్ళుచున్నాడు. క్రీస్తు బ్రెన్‌హాము ఆ సందేశములో చెప్పుచున్నప్పుడు మనము పరిశుద్ధ గ్రంథము లోని అనేక సంభవముల ద్వారా, మనము అనేక సత్యములను తెలుసుకొనవచ్చును. కాబట్టి, ఈ రోజు నేను చదివినటువంటి ఆ యొక్క భాగమును చూచినట్లయితే, ఎలీషా పరిచర్య యొక్క ఆరంభములో ఒక కార్యము జరిగియున్నది. దానిని మనము చూచియున్నాము.

ఎలీషా యొక్క పరిచర్యలో, ఆశీర్వాదము ప్రజలకు వచ్చియున్నది, శాపము ప్రజలకు వచ్చియున్నది. అదంతా ఈ సమయమందు జరిగేదానికి ఛాయగాను, నీడగాను ఉన్నది. ఈ రోజు, ఈ సందేశము యొక్క పేరు ఏమిటంటే.. "ఎలీషా యొక్క సేవలో ఆశీర్వాదము మరియు శాపము." ఈ సేవ ద్వారా ప్రజలకు గొప్ప ఆశీర్వాదము ఉన్నది!! ప్రజలకు శాపము ఉన్నది!! ప్రజలకు ఆశీర్వాదము ఉన్నది. ప్రజలకు నాశనము ఉన్నది.

**63.** కాబట్టి నోవహు యొక్క కాలములో, ఆకాశము నుండి వచ్చేటటువంటి వర్షము, పాతాళము నుండి వచ్చే వరద, రెండూ ఒక్క చోటుకు వచ్చాయి. నోవహు యొక్క ఓడను లేపినటువంటి, అవే నీళ్ళు.... అవి అవిశ్వాసులను నాశనం చేసినది. దేవుడు రెండు విధములుగా చేయలేదు. నోవహు యొక్క ఓడను పైకి లేపుటకు ఒక వర్షాన్ని, అవిశ్వాసులను నాశనం చేయుటకు మరొక వర్షాన్ని కురిపించలేదు. ఒకే నీళ్ళు.

**64.** అదే విధముగా... ఈ చివరిదినపు పరిచర్యలో మనిషికి గొప్ప ఆశీర్వాదము. ఏ సేవలోను, ఎవరి పరిచర్యలోను ఎవరికీ కలుగనటువంటి గొప్ప ఆశీర్వాదాన్ని దేవుడు ఇచ్చియున్నాడు. అదే విధముగా ఈ యొక్క పరిచర్యలో శాపమును కూడా దేవుడు ఉంచియున్నాడు, ఆశీర్వాదమును ఉంచియున్నాడు. జాగ్రత్తగా ఉండవలెను! ఎంతో జాగ్రత్తగా ఉండవలెను.

**65.** యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు, అందరూ ఆశీర్వాదాన్ని పొందుకున్నారు. ఆయన్ను శపించినవారు కూడా ఆశీర్వదించబడ్డారు. సిలువలో కొట్టిన వారు కూడా, దేవుడు వారికి ఆశీర్వాదమును ఇచ్చియున్నారు. తండ్రీ! వీరిని మన్నించండి. వీరేమి చేస్తున్నారో వీరు తెలియకుండా ఉన్నారు అని చెప్పియున్నారు. యేసు క్రీస్తును తిట్టినవారిని కూడా ఆయన మన్నించియున్నారు. ఓ! ఆ సందేశాన్ని చూడండి. యేసు క్రీస్తును మరణానికి అప్పగించిన వారికి కూడా రక్షణకు అవకాశమున్నది.

**66.** పెంకోస్తు దినమున ఏమి చెప్పియున్నారు, మీరు చంపినటువంటి యేసు

క్రీస్తును దేవుడు క్రీస్తుగాను, ప్రభువుగాను చేసియున్నాడు. అయ్యో! మేము ఏమి చేయాలి? మేము రక్షణ పొందవలెనంటే, మేము ఏమి చేయాలి? అని వారు అడిగియున్నారు. యేసు క్రీస్తును మరణానికి అప్పగించినవారు, ప్రభువయిన యేసు క్రీస్తు నామములో పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందమని వారు చెప్పియున్నారు. యేసు క్రీస్తు కాలములో దేవుడు ఎవరికీ శాపమును అనుమతించలేదు. అంతా ఆశీర్వాదాన్ని పొందుకొనిమున్నారు. అదే క్రీస్తు బ్రెన్‌హామ యొక్క కాలములో కూడా దేవుడు కృపను దయచేశాడు. కాని క్రీస్తు బ్రెన్‌హామును అవమానించిన వారిని కొంతమందిని దేవుడు నాశనమునకు అప్పగించియున్నారు.

**67.** కాబట్టి ప్రియులారా! ఈ దినములలో ఇది ఎంతో భయంకరమైనటువంటి ఒక సమయము! అతి భయంకరమైనటువంటి సమయము, ఈ దినమున ఆశీర్వాదము ఉన్నది. శాపము కూడా ఉన్నది. ఓ! గొప్ప నాశనము ఉన్నది!! ఎందుకు? దేవుడు కృపను తీసివేస్తున్నాడు. ఇక్కడ చెప్పేటటువంటి వాక్యములో ఒక్క మాటను సందేహించినా కూడా వారికి నాశనమే అని చెప్పబడింది. ఎవరూ ఆటలు ఆడుకోవడము కుదరదు. నూరు శాతము భయభక్తులతో ఉండవలెను. ఎంతో జాగ్రత్తగా ఉండవలెను.

**68** " ఈ దుష్ట యుగపు దేవత" అను సందేశముతో క్రీస్తు బ్రెన్‌హామ చెప్పుచున్నారు, **26** వ పేజీలో, ఇంటి వద్ద ఉన్నప్పుడు చదవండి. *" ఈ దుష్ట యుగపు దేవత"* ఇదంతా మనలో ఒక భయమును కలుగచేయాలి. దీనిని గమనించండి. ఇక్కడ, దేవుని యొక్క వాక్యమునకు విరోధముగా సాతాను యొక్క తెలివిని నమ్మూట. అదే అవ్వ చేసినది. దేవుని యొక్క మాటలలో ఒక్క మాటను విడిచిపెట్టి సాతాను యొక్క మాటను విశ్వసించినది. అప్పుడు అవ్వ చేసినదాని వలన లోకమే నాశనములోనికి వెళ్ళిపోయినది. అక్కడ ఆదాము యొక్క పెండ్లికుమార్తె దేవుని వాక్యమునకు విరుద్ధముగా సాతాను యొక్క మాటను వినినది.

**69.** అదే విధముగా క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయు... జాగ్రత్తగా గమనించండి! క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయు... ఈ దుష్ట కాలమునందు క్రీస్తు

యొక్క పెండ్లి కుమార్తె కూడా, దేవుని యొక్క వాక్యమునకు విరోధముగా సాతాను యొక్క తెలివిని ఆమె నమ్ముచున్నది. ఇది ప్రతి ఒక్కరి హృదయములోను నాటుకొనవలెను. ఇక్కడ, వేలూరులో ఉన్నటువంటి చిన్నమందలో మాత్రము ఎక్కడ ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరి హృదయములోను ఈ యొక్క మాటలు నాటుకొనిపోవలెను.

**70.** క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె ఏ విధముగా తీయబడింది? ఏ విధముగా? ఏ విధముగా? క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె ఏ విధముగా తీయబడినది?...కాబట్టి ఈ నాశనమవునటువంటి దుష్టయుగములో, క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె దేవుని యొక్క వాక్యమును విడిచిపెట్టి, సాతాను యొక్క తెలివిని ఆమె అంగీకరించుచున్నది. ఇది ఎంతో భయంకరమైనటువంటి ఒక కార్యము. ఈ విధముగా ఆదాము పాపము చేసినందు వలన, పూర్తి లోకమునకే మరక అంటుకున్నది. పాపము వారిలో ప్రవేశించినది. అవ్వ వలన ఆదాము, మిగతావారందరూ మరణములోనికి వెళ్ళియున్నారు. ఎందుకంటే, మనము ఆ విధముగానే మరణిస్తూ ఉన్నాము.

**71.** ఇప్పుడు, మనము ఇది గమనించవలెను. నీవు పరిశుద్ధ ఏదెనులో ఉండవచ్చు. ఇప్పుడు, మనము ఎక్కడకు తీసుకునిరాబడ్డాము? వాక్య ప్రకారముగా మనము విశ్వాసము ద్వారా ఎక్కడికి వచ్చియున్నాము? ఏదెనుకు వచ్చియున్నాము. ఏదెనుకు వచ్చిన తర్వాతనే మనము జాగ్రత్తగా ఉండవలెను. నేను ఏదెను లోనికి వచ్చియున్నాను నేను ఎత్తబడుటలో వెళ్తాను అని మీరు అనుకోవద్దు. ఇది ఆఖరి ఘడియ చివరి ఘడియ వరకు మనము జాగ్రత్తగా ఉండవలెను. ఏదెను లోనుండి అవ్వను బయటకు త్రోసివేసిన విధముగా ఇప్పుడు ఏదెను తోట లోనికి వచ్చినవారిని కూడా ఏదెనులోనుండి బయటకు త్రోసివేయవచ్చును, దేవుని వాక్యము నందు స్థిరముగా నిలబడకపోతే...

**72.** క్రీస్తు బ్రెన్‌హాం చెప్పియున్నారు. నీవు పరిశుద్ధ ఏదెనులో ఉండవచ్చును. నీవు ఒక పరిశుద్ధ సంఘములో ఉండవచ్చును. అది ఒక పరిశుద్ధ స్థాపనము మరి ఏదయినా సరే... ఏమి చెప్పారో చూడండి... అక్కడ దేవుని యొక్క వాక్యము సత్యమని నిరూపించి,రుజువు చేయబడినపుడు! దేవుని యొక్క వాక్యము నీ ముందు సత్యమని

నిరూపించబడి, రుజువు చేయబడినపుడు, నీవు ఒక్క వాక్యమును సందేహించి అవిశ్వాసిగా ఉన్నా, నీకు శాపము వస్తుంది. మరణిస్తావు. కాబట్టి, చిన్నమందలోని ప్రతి ఒక్కరూ భయముతో నడుచుకొనవలెను. ఇది క్రీస్తు బ్రెన్‌హాము యొక్క వాక్యము మన ప్రతి ఒక్కరము దేవుని భయభక్తుల లోనికి వెళ్ళవలెను. **"సేవకుడిగా ఉండవచ్చు. ఎన్నో సం॥లు పరిచర్య చేసి ఉండవచ్చును. అనేకులను క్రీస్తు బ్రెన్‌హాములోనికి నడిపించియుండవచ్చును, క్రీస్తు బ్రెన్‌హాము కొరకు ఎన్నో చేసియుండవచ్చును, విశ్వాసిగా ఉండవచ్చు, నీవు దశమభాగములను ఇచ్చియుండవచ్చును, నీవు నేను ఏదెనులో ఉన్నావని చెప్పవచ్చును, కాని, వెళ్ళేవరకు జాగ్రత్తగా ఉండవలెను. దీనిని బట్టి ఒక్క వాక్యమును సందేహించి, అవిశ్వాసిగా ఉన్నా గాని , నీవు మరణిస్తావు దేవుని యొక్క వాక్యము సత్యమని నిరూపించబడి, నీకు రుజువుపరచబడినప్పుడు, నీవు ఒక్క వాక్యమును అవిశ్వాసముతో సందేహించినా, నీవు మరణిస్తావు."** అని చెప్పియున్నారు.

**73.** నీవు ఎప్పుడయితే వాక్యమును సందేహించుతావో అప్పుడు, నిన్ను నీవు దేవుని విభజించుకుంటున్నావు. పూర్తి వాక్యము కాదు. ఒక వాక్యము. ఈ దినములో పరలోకపు దేవుడు వచ్చి, ప్రజల మధ్య వాక్యమును బయలుపరచుచున్నటువంటి, ఈ దినములలో మనము ఎంతో జాగ్రత్తగా ఉండవలెను. కాబట్టి, ఈ దినములలో మనము ఎంతో భయభక్తులు గలవారమై ఉండవలెను. ఇప్పుడు మనము చూచియున్నాము. దేవుడే పాత నిబంధనలోను, క్రొత్త నిబంధనలోను ఉన్నటువంటి కార్యములన్నీ ఇప్పుడు జరుగుచున్నటువంటి కార్యములకు సూచనగా ఉన్నవి అని చెప్పియున్నారు.

**74.** మనము సంఘమునకు సమయానికి రాకుండా, ఈ విధముగా హెచ్చరించబడుచున్నాము అంటే. ఇది నా ప్రయత్నము కాదు. దేవుడు మనల్ని హెచ్చరించి, ఆయనే సిద్ధపరచుచున్నాడు. సమయము వచ్చినపుడు, ప్రజలు ఏమియు చేయలేరు. నేను ఇప్పటికే క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పిల్లలకు తెలియచేశాను. '*వెలుగును ప్రసరింపచేయు ఒకాయన ఇక్కడున్నారు"* అను సందేశము నందు దేవుడు బిల్లీపాల్‌కు ఒక దర్శనమును ఇచ్చియున్నాడు.

**75.** క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క పెద్ద కుమారుడు అక్కడ కల అని వ్రాయబడినది. ఆ యొక్క కల ఇప్పుడు నెరవేరునటువంటి సమయము ఇది. "నా కుమారుడు, బిల్లీపాల్ ఆయన నిద్రలో మాట్లాడుతూ ఉంటారు. కాని అతనికి తరచుగా కలలు రావు. ఒక రాత్రి అతనికి ఒక కల వచ్చినది. అది అతన్ని కలవరపరచినది. తాను ఒక సంఘములో ఉన్నట్లుగా కలలో చూచెను. నేను ఇంకా సంఘమునకు రాలేదు. నేను వచ్చుచుండగా నా కండ్లలో నుండి అగ్ని వచ్చుచుండెను. నేను వచ్చుచుండగా నా కండ్లలో నుండి అగ్ని వచ్చుచుండెను. నేను ఇట్లు పలికాను. "సమయము వచ్చినది, అది సమాప్తమైనది!" "నా పిల్లల సంగతి ఏమిటి?" అని అందరూ కేకలు వేయసాగిరి. ఓ! సమయము అయిపోయింది. అని చెప్పిన వెంటనే, ఓ! నా వారు, నా పిల్లలు రావడం కుదరడం లేదే అని అందరూ ఏడ్చుచున్నారు. ఓ! నా పిల్లలు లేరే నేను ఇప్పుడు రాలేనే అని చెప్పుచున్నారు.

**76.** క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క భార్య మిడా సిస్టర్ అక్కడ చెప్పుచున్నారు ఇప్పుడు శారాను తీసుకుని వచ్చి, ఆశీర్వాదం తీసుకొనుట కుదరదు అని చెప్పుచున్నారు, వెంటనే బిల్లీపాల్ చెప్పుచున్నారు, నేను వెళ్ళి నా భార్య లాయిస్‌ను తీసుకుని వస్తాను అని చెప్పుచున్నారు. బిడ్డను తీసుకొస్తాను అని అంటున్నారు. చెప్పేది అర్థమగుచున్నదా? క్రీస్తు బ్రెన్‌హామ్ వచ్చుచున్నపుడు ఆయన కళ్ళల్లో అగ్ని రగులుచున్నది. సంఘానికి వచ్చిన వెంటనే, మనము బయలుదేరాలి! ఇప్పుడే మనము బయలుదేరాలి.అని ఆయన చెప్పుచున్నాడు.

అప్పుడు మిడా సిస్టర్ చెప్పుచున్నారు, "నేను వెళ్ళి శారాను తీసుకుని రాలేను." బిల్లీపాల్ చెప్పుచున్నారు, "నేను లాయిస్‌ను, బిడ్డను తీసుకుని రావడం కుదరదు. లేదంటే నేను తీసుకుని వస్తాను." అని చెప్పుచున్నారు. "నేను వెళ్ళి లాయిస్‌ను బిడ్డను తీసుకుని వస్తాను ఇప్పుడు" అని అంటున్నారు. చాలా జాగ్రత్తగా గమనించండి!

**77.** క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పుచున్నారు, "లాయిస్‌ను తీసుకురావడం కుదరదు. ఆ బిడ్డను తీసుకురావడానికి ఇప్పుడు సమయము లేదు. కాబట్టి, సమయము వచ్చినది. బిల్లీ! మనమ ఇప్పుడే బయలుదేరాలి. అప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పుచున్నారు ఇపుడు

ఇది మధ్యరాత్రిగా ఉన్నది. తెల్లవారులోపు యేసు క్రీస్తు వచ్చెదరు.లేదంటే, నేను క్రీస్తు యొక్క అబద్ధ సాక్షిగా ఉంటాను అని చెప్పియున్నారు. అప్పుడు ఎవరో అన్నారు "ఆ ఘడియ గాని, నిమిషము గాని ఎవరూ ఎరుగరు." అని చెప్పుచున్నారు. అప్పుడు ఆయన చెప్పుచున్నారు. క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పుచున్నారు, లాయిస్‌ను తీసుకురావడం కుదరదు. ఆ బిడ్డను తీసుకురావడానికి ఇప్పుడు సమయము లేదు. కాబట్టి, సమయము వచ్చినది. నేను ఘడియ గాని, నిమిషము గాని చెప్పలేదు. నేను ఇప్పటి నుండి ఉదయము మధ్య ఉన్న కాల పరిధిని చెప్పియున్నారు.

**78.** బిల్లీ మనము వెళదాము. ఆ సమయము వచ్చినది, మనము వెళదాము. మనిద్దరమూ కారులో వెళదాము అని వారు కారులో వెళ్ళుచున్నారు. ఒక కొండ మీదకు వారు వెళ్ళుచున్నారు. ఆ వెళ్ళు సమయమునందు ఆకాశములో వెలుగు వచ్చుచున్నది. కాని భూమి అంతా చీకటి ఆవరించినది. వెళ్ళుచున్నటువంటి రోడ్డు ప్రక్కన కారు నిలిపి, వారు చూచుచున్నప్పుడు ఆయన కళ్ళలో నుండి అగ్ని వస్తూనేయున్నది.

**79.** అప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ కారు ప్రక్కన పెట్టి, చేతులు పైకెత్తి ఈ విధంగా చెప్పెను. "ప్రభువా! ఇదంతా మీ వాక్యప్రకారంగా నేను చేస్తున్నాను. నేను ఇది ఈ విధంగా చేస్తున్నాను. ఎందుకంటే ఈ విధమేగా చేయమని మీరు చెప్పారు. కాబట్టి, నేను దానిని చేస్తున్నాను. మీరు చెప్పిన విధముగానే నేను చేయుచున్నాను." అని చెప్పి, అక్కడ క్రీస్తు బ్రెన్‌హామ్ అక్కడ పెద్ద నల్లటి రాయిని చూసి, చేతులు లేని ఒక గొప్ప వెలుగు ఆ కొండలో నుండి వందలాది టన్నుల బరువు గల ఒక రాతిని కత్తిరించినది.

**80.** అప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ మీ తలలు త్రిప్పుకొనండి. అటువైపుగా చూడవద్దు. కొద్ది నిమిషములలో అంతా ముగింపబడుతుంది అని చెప్పియున్నారు. అప్పుడు చేతి సహాయము లేకుండా తీయబడిన రాయి అక్కడకు వచ్చుచుండగా, ఒక గొప్ప పరిశుద్ధ శబ్ధము అంతటా వినబడెను.

**81.** ఇదంతయూ ఈ యొక్క కాలములో ఒక ఆత్మీయ నెరవేర్పు. ఆ యొక్క

చేతి సహాయము లేకుండా తీయబడని రాయి, దానియేలు లోని సంభవము ఇప్పుడుజరుగుచున్నది. అప్పుడు క్రీస్తు బ్రెన్‌హాము యొక్క కళ్ళలో నుండి ఏమి వచ్చుచున్నది? అగ్ని వచ్చుచున్నది. అదే ఇది ఓ! క్రీస్తు బ్రెన్‌హాము యొక్క కళ్ళల్లో అగ్ని జ్వాలలు రగులుచున్నటువంటి ఒక సమయము. అందరూ భయభక్తుల లోనికి రావలసినటువంటి సమయము. అదే విధముగా దేవుడు ఇప్పుడు చిన్నమందను హెచ్చరించుచున్నాడు సంఘములో భయభక్తులు కనబడవలెను.

**82.** ప్రజలు భయభక్తులతో సంఘమునకు సమయమునకు రావలెను. తరువాతి వారము ఈ విధముగా ఉండదు. ప్రభువును గూర్చిన భయము ప్రతి ఒక్కరిలో ఉండవలెను. భయము అంటే సాతాను వణికినట్లుగా కాదు. ఓ! ప్రభువు యొక్క భయము నీలోఉంటే పభువులో ఉన్నటువంటి ప్రేమ నీలో వస్తుంది. ప్రభువుపై ఉండేటటువంటి ప్రేమ, ప్రభువు కొరకు త్యాగము చేయుటకు నిన్ను సిద్ధపరుస్తుంది. అది అన్నింటినీ విడిచిపెట్టి, ప్రభువు కొరకు త్యాగము చేయుటకు చేయునట్లుగా నిన్ను చేస్తుంది. ఇప్పుడు వేలూరు సంఘములో ఉన్నటువంటి దేవుని యొక్క భయభక్తులు, ఓ! అతి త్వరలో లోకము మొత్తము విస్తరింపబడబోవుచున్నది.

**83.** ఓ! అతి త్వరలో క్రీస్తు బ్రెన్‌హాము నామములో భయముతో వణకబోవుచున్నారు. ఆ సమయము రాబోవుచున్నది. పరాక్రమశాలులు వణికేటటువంటి సమయము. పరాక్రమశాలులు వణికేటటువంటి సమయము. (అది పరిశుద్ధగ్రంథములో చూచుటకు సమయము లేదు.) కాబట్టి ఎంత పరాక్రమశాలులయినా కావచ్చును, ఎంత బలవంతుడయినా అయ్యి ఉండవచ్చును, ప్రభువు ముందు వణికేటటువంటి సమయము రాబోవుచున్నది. అది దేవుని యొక్క ఇంటిలో మొదట ఆరంభమగుచున్నది. దేవుని యొక్క ఇంటిలో భయభక్తులు ఆరంభమవ్వవలెను. దేవుని యొక్క భయభక్తుల లోనికి ఎవరు రాలేదో వారందరూ నాశనము చేయబడుదురు. మనము దానిని త్వరలో చూడబోవుచున్నాము. అది జరుగవలసినదిగాయున్నది.

**84.** అది నా సేవలో జరుగవలసినదిగాయున్నది. ఇది భయంకరమైనటువంటి సేవ. ప్రజలకు ఇది గొప్ప ఆశీర్వాదమును తీసుకొని వచ్చుచున్నది. గొప్ప శాపమును

తీసుకొని వచ్చుచున్నది. యేసు క్రీస్తు ఈ భూమి పై ఉన్నప్పుడు, పావురపు కన్నుల వలె ఆయన కన్నులు నీటితో నిండియున్నవి. కృప గల కన్నులు.. దయ గల కన్నులు. క్రీస్తు బ్రెన్‌హామ్ కూడా దయగలవాడిగాయున్నాడు. దేవుడు తన కరుణను క్రీస్తు బ్రెన్‌హామ్ ద్వారా దయచేసియున్నాడు.

**85.** కాని, ఇప్పుడు ఓ! క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క కన్నుల్లో అగ్ని జ్వాలలు రగులుచున్నటువంటి సమయము. ఓ! మనిషి క్షమాపణ అడిగినా కాని, క్షమాపణ పొందనటువంటి సమయము. ఓ! రెండు వైపులా పదును గల ఆ ఖడ్గము వచ్చుచున్నది. అగ్ని జ్వాలలు రగులుచున్నటువంటి కన్నులతో వచ్చుచున్నాడు. రెండు వైపులా పదును గల ఖడ్గముతో వచ్చుచున్నాడు. (సహో॥ థామస్ మరియు సంఘము పాటపాడుచున్నారు.) ఈ చిన్న మంద లోని ప్రజలపై దేవుని ఆశీర్వాదము ఉన్నది, దేవుని శాపము ఉన్నది.

**86.** ఈ దినములలో అననీయ సప్పీరా యొక్క కార్యములు జరుగును, అని చెప్పబడియున్నది. ఆది సంఘము నందు అది జరిగియున్నది. ఇప్పుడు కూడా జరుగును అని చెప్పబడియున్నది. ఆ వాక్యము సత్యముగా ఉన్నది. అది పరిశుద్ధ గ్రంథము నందు అపోస్తులుల కార్యములులో ఉన్నది.

**87.** సమయమున్నప్పుడు దానిని ఇంటిలో చదవండి. అననీయ, ఆయన దేవుని యొక్క సన్నిధి యందు అబద్ధము చెప్పియున్నాడు. అతను అబద్ధము చెప్పిన వెంటనే పడిపోయి చనిపోయాడు. కాబట్టి, అతన్ని తీసుకొని సమాధి చేసి వచ్చియున్నారు. అంతలో అననీయ భార్య సప్పీరా వచ్చియున్నది. అప్పుడు పేతురు ఓ! మీ పొలము ఇంతకే అమ్మితిరా అని అడిగియున్నాడు. “అవును!” అని చెప్పినది. అప్పుడు పేతురు ఈ విధంగా దేవుని సన్నిధి యందు అబద్ధము చెప్పి, నీవు నీ భర్త ఒక్క మనస్సుతో ఎందుకు ఉన్నారు? ఇదిగో నీ భర్తను సమాధి చేసినవారి పాదములు ఇక్కడే గుమ్మములోనే ఉన్నవి, నిన్ను కూడా వారు మోసుకుని పోతారని చెప్పియున్నాడు. అదే విధముగా సప్పీరా పడిపోయి చనిపోయియున్నది. బైబిల్‌లో జరిగిందా? లేదా? అననీయ, సప్పీరా పేతురు దగ్గర దేవుని సన్నిధి యందు అబద్ధము చెప్పినందువలన వారు మరణించారు.

**88.** క్రీస్తు బ్రెన్‌హామ్ దీనిని చెప్పియున్నారు. ఈ చివరి దినములలోఅననీయ సప్పీరా కార్యములు జరుగుతాయి అని చెప్పియున్నారు. క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పారా? లేదా? క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పారా? లేదా? ఓ! ఈ దినములలో క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క కన్నుల్లో అగ్ని జ్వాలలు రగులుచున్నాయి అని మనము పాడుచున్నాము. దేవుడు మానవ శరీరములో వచ్చారు అని చెప్పి, మనము ప్రకటించుచున్నాము.

**89.** పేతురు దగ్గర ఆత్మ యొక్క ప్రథమ ఫలములు పొందినవారే మరణించారంటే, మనము ఇంకెంత జాగ్రత్తగా ఉండవలెను? ఆది సంఘము నందు అననీయ సప్పీరాలకు ఇవ్వబడనటువంటి గొప్ప ఆశీర్వాదాన్ని ఈ దినములలో చిన్నమంద అయిన ప్రజలకు ఇవ్వబడినది. దేవుడు అననీయ సప్పీరాలను ఖండించిన విధముగా ఇప్పుడు చేస్తే ఎంతోమంది మరణిస్తారు, దేవుడు అంత కఠినముగా ఉన్నట్లయితే. కాబట్టి, ఈ దినములలో చిన్నమందలో అనేకమంది అబద్ధమాడుచున్నారు. ఇది మీకు నా యొక్క ఆఖరి హెచ్చరిక. దేవునితో ఆడుకోవద్దు. ఎప్పుడయినా, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడండి. లేనిది లేనట్లుగా మాట్లాడండి.

**90.** క్రీస్తు బ్రెన్‌హామ్ కళ్ళల్లో అగ్ని జ్వాలలు రగులుచున్నటువంటి సమయము. ఈ సమయము కన్నా భయంకరమైన సమయము మరి ఏ సమయములోను లేదు. దేవుని యొద్దనే అబద్ధమాడేటటువంటి సమయము ఇది. కాని దేవుని యొక్క కృప ఐశ్వర్యము, దానికి ఒక ముగింపు ఉన్నది. అననీయ, సప్పీరా కార్యములు జరుగుతాయి అంటే ఖచ్చితముగా జరిగి తీరవలెను. మనము దానిని త్వరలో చూడబోవుచున్నాము. క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క వాక్యము సత్యము. కాబట్టి, జాగ్రత్తగా ఉండండి. ఆ కార్యమును తెలుసుకొని సత్యమునే మాట్లాడండి.

**91.** కాబట్టి, సేవకుల దగ్గర కూడా అనేకమంది అబద్దమాడుచున్నారని నాకు తెలుసు. అలా మాట్లాడుచున్నప్పుడు, వారు అబద్ధమాడుచున్నారని నాకు తెలుసు. నేను అడగడం లేదు. నేను శాంతముగా ఉంటున్నాను. కాని, తరువాత ఏమి జరుగుతుందో తెలియదు. కాబట్టి, జాగ్రత్తగా ఉండండి! జాగ్రత్తగా ఉండండి!

**92.** సేవకుల యొద్ద మాత్రమే కాదు. అందరి దగ్గరా నిజమే మాట్లాడండి.

**భర్త, భార్య వద్ద అబద్ధము మాట్లాడకూడదు. భార్య అన్నింటినీ భర్త కోసము త్యాగము చేస్తుంది. భర్త భార్య వద్ద అబద్ధము మాట్లాడకూడదు. భార్య రక్షింపబడి పరిశుద్ధాత్మను ధరించినది అయితే, భర్త ఆమె ముందు అబద్ధము మాట్లాడితే, దేవుని ముందు అబద్ధము మాట్లాడినట్లే. అదే విధముగా భార్య భర్తతో అబద్ధము మాట్లాడకూడదు. పురుషుడు రక్షణ పొంది, ఆత్మ యొక్క ఫలములను పొందినవాడయితే, ఆమె దేవుని ముందు అబద్ధమాడినట్లే, పిల్లలు తల్లిదండ్రులతో అబద్ధమాడవద్దు. ఇంతకుముందులాగానే ఉంటుంది. అని అనుకోవద్దు. గడచిన వారము కంటే ఇది ఎంతో భయంకరమైనటువంటి సమయము. అప్పుడు అందరూ ఏడుస్తూ రాబోవుచున్నారు. కాని, సమయము ఆలస్యము అయిపోతుంది.**

**93.** విశ్వాసుల దగ్గరయినా సరే, లోకములోని ప్రజలయినా సరే ఎవరి దగ్గరయినా నిజమే మాట్లాడండి. పిల్లల వద్ద తల్లిదండ్రులు సత్యమే మాట్లాడండి. తల్లిదండ్రుల వద్ద పిల్లలు సత్యమే మాట్లాడండి. ఓ! నేను వేళాకోళముగా చెప్పాను. దాన్ని దేవుడు అంగీకరించడు. జాగ్రత్తగా ఉండండి. నీవు ఎత్తబడుటకు నిర్ణయింపబడినవాడవయితే మృత్యువు నీ దగ్గరకు రాదు. నీవు అబద్ధమాడితే, భయంకరమైనటువంటి నాశనము వస్తుంది. కుష్ఠి రోగము వచ్చినా వస్తుంది. అప్పుడు లోకమంతా తెలుస్తుంది. ఎందుకంటే అతను అబద్ధము ఆడాడని, అందరికీ తెలుస్తుంది. లోకానికి ఎవరూ చెప్పరు. జాగ్రత్తగా ఉండండి. ఈ రోజు వరకు జరిగిన విధముగా ఎప్పుడూ జరుగుతుంది అని అనుకోవద్దు. దేవుడు సంఘములో కదలాడుచున్నాడు. దేవుని యొక్క సైన్యము దృశ్యము మీదికి రావడానికి తయారగుచున్నది. దేవుని యొక్క సైన్యము మరుగు చోటు నుండి రాబోయే సమయము ఆసన్నమయినది.

**94.** కాబట్టి, నీవు క్రీస్తు బ్రెన్‌హామ్ యొద్ద అబద్ధమాడావు అంటే నీలో దెయ్యమున్నది. నీవు క్రీస్తు బ్రెన్‌హామును విశ్వసిస్తున్నాను అని చెప్పి, నీవు అబద్ధమాడడమేమిటి? నీలో పరిశుద్ధాత్మ లేదు. నీలో దెయ్యమున్నది. అప్పుడు దెయ్యము నిన్ను ఎలా నడిపిస్తుందో తెలియదు. యేసు క్రీస్తు కాలములో యూదాలో ఉన్న

దెయ్యము అతనిని మరణానికి తీసుకుని వెళ్ళినది. అక్కడ సంఘములో అననీయ సప్పీరాలు సంఘమునకు వచ్చినప్పుడు, వారిలో ఉన్నటువంటి సాతాను వారిని మరణానికి తీసుకొని వెళ్ళినది. ఎలీషా యొక్క సేవకుడైన గెహజీ, ఎలీషా వద్ద అబద్ధము మాట్లాడాడు, అప్పుడే కుష్ఠి రోగము వచ్చినది. మోషే యొక్క సహోదరి మిర్యాము, మోషేను ఎదిరించి కోపపడింది. వెంటనే కుష్ఠ రోగము వచ్చినది. ఇదంతా ఇప్పుడు జరుగబోవుదానికి ఛాయగా ఉన్నది. ఓ! దేవుని యొక్క భయభక్తులతో ఉండండి. సత్యమునే మాట్లాడండి. సత్యములో నిలబడండి.

**95.** ఓ! ఈ రోజులలో యేసు క్రీస్తుకు వచ్చినటువంటి నిందను దేవుడు ఇప్పుడు తీసివేయబోవుచున్నాడు. ఈ సమయము నందు తీయబోవుచున్నాడు. నిజమయినటువంటి దేవుడు యేసు క్రీస్తుకి వచ్చినటువంటి నింద ఈ సేవ ద్వారా తీసివేయబడబోవుచున్నది. యేసు క్రీస్తుపై నింద వచ్చినది. క్రైస్తవుల వలన వచ్చినది. బిషప్పులు... వీరి వలన వచ్చినది. వీరు అబద్ధము మాట్లాడినందువలన, వ్యభిచారము చేసినందువలన, దొంగతనము చేసినందువలన, అన్యాయము, అక్రమము చేసినందు వలన యేసు క్రీస్తు నామమునకు నింద వచ్చినది.

**96.** కాబట్టి, నామకార్ధ క్రైస్తవులుగా నడుచుకుంటారు, చూడండి.. ఇదంతయూ తీసివేయబడుట కొరకే ఈ సేవ. నామకార్ధ క్రైస్తవులకు పెద్ద నాశనము రాబోవుచున్నది. క్రైస్తవ లోకము మీద, దేవుని మీద నింద వచ్చినది.

**97.** నేను క్రైస్తవ లోకము మీద నాశనాన్ని తీసుకుని రాబోవుచున్నాను. క్రైస్తవ లోకమునకు గొప్ప నాశనాన్ని తీసుకుని రాబోవుచున్నాను. కాబట్టి, మొదట మీరు జాగ్రత్తగా ఉండండి. క్రైస్తవుల మీద ఆ నాశనము రాబోయే ముందు, ఈ సంఘము మీద దేవుడు న్యాయ తీర్పును రప్పించబోవుచున్నాడు. భయంకరమైనటువంటి న్యాయతీర్పు సంఘము పై వ్రేలాడుచున్నది. మీరు మాట్లాడునది అంతయూ అబద్ధమే. ఈ యొక్క సందేశము అనేక చోట్లకు మద్రాసు, పట్టాభిరాము... అనేక చోట్లకు వెళ్ళుచున్నదని నాకు తెలుసు. తిరుచ్చి, నీలగిరి, బెంగుళూరు, ఢిల్లీ, బొంబాయ్, ఒరిస్సా, రూర్కెలా, బార్బెలు... అంతా ఈ సందేశము వెళ్ళుచున్నది.

**98. ఈ సందేశము ద్వారా ప్రతి ఒక్క సహోదరుడిని, విశ్వాసిని నేను హెచ్చరిస్తున్నాను. ఈ రోజు నుండి ఎవ్వరూ అబద్ధము చెప్పవద్దు. మీరు ఎవరయినా అయ్యి ఉండవచ్చు. మీరు క్రీస్తు బ్రెన్‌హామును విశ్వసించి, అబద్ధము చెబితే, వాక్యము లోనికి రా! లేదంటే విడిచిపెట్టి వెళ్ళిపో. యేసు క్రీస్తుకు క్రైస్తవులు నిందను, అపవాదును తీసుకుని వచ్చిన విధముగా... క్రీస్తు బ్రెన్‌హాము నామమునకు నిందను తీసుకుని రావడానికి నేను అనుమతించను.**

**99.** ఎవరయినా సరే ఈ ఫెలోషిప్ నుండి బయటకు వెళ్ళిపోండి, లేదంటే, వాక్యము లోనికి రండి. కాబట్టి, అననీయ సప్పీరా కార్యములు జరుగబోవుచున్నవి. క్రీస్తు బ్రెన్‌హామును విశ్వసించి అబద్ధమాడితే, నీకు కుష్ఠి రోగము వస్తుంది. ప్రతి ఒక్క సేవకుడు, ప్రతి ఒక్క విశ్వాసి ప్రభువు యొక్క వాక్యము లోనికి రండి. మీ స్థానమును మీరు తీసుకొనండి. దేవుని స్థానమును తీసుకొనండి. ఆయన కళ్ళల్లో అగ్ని జ్వాలలు రగులుచున్నవి.

**100.** దేవుని యొక్క కృప ముగించబడియున్నది. దేవుని భయభక్తుల లోనికి రండి. ఇక నుండి సంఘమునకు సమయమునకు రండి. సేవకులు సమయమునకు రండి. సేవకులు అప్పగించుకొనండి. పూర్తిగా అప్పగించుకొనండి! ఏదయినా పని చేస్తున్నారా? చేయండి. మిగిలిన సమయమును ప్రభువునకు అప్పగించండి. బిజినెస్సు, సోషల్ సర్వీసు (సమాజ సేవ) ఇవన్నియు వద్దు. మీ కుటుంబమును పోషించుట కొరకు 8 గం॥లు పనిచేయండి. ఆ తర్వాత సోషల్ సర్వీసు, వ్యాపారము ఇవన్నీ వద్దు. సేవకుడు ఇవన్నీ చేయుటకు ఇది సమయము కాదు.

**101.** దేవుడు నిశ్శబ్ధముగా ఉన్నాడు అని అనుకోవద్దు. దేవుడు ఆఖరి సారిగా కదలాడుచున్నాడు. తీర్మానించబడిన వారు వాక్యము లోనికి వచ్చి తీరాలి. లేదంటే, దేవుడు నిన్ను తిరస్కరిస్తాడు. జాగ్రత్తగా ఉండు! లోకములో జరిగే కార్యములు ఆత్మీయ కార్యములకు ఛాయగా ఉన్నది. పరలోక దేవుడు ఇప్పుడు మన మధ్యలో కదలాడుచున్నాడు. నీవు ఒక మనిషిని చూస్తున్నావు కాని, అది మనిషి కాదు. పరలోక దేవుడు మీ మధ్య కదలాడుచున్నాడు.

**102.** కాబట్టి, లోకములో జరిగే కార్యములు ఆత్మీయ కార్యములకు ఛాయగా ఉన్నవి. కొద్ది రోజుల ముందు ఇండియాలో ఏమి జరిగింది? రాజకీయాల్లో ఏమి జరిగినది?ఆ యొక్క మంత్రి సంఘము విడిపోయింది. కాంగ్రెస్‌లో అది జరిగినది. అర్జున్ సింగ్ అనే ఒక పెద్ద మంత్రి ఆయన. కాంగ్రెస్‌లో అనేక సం॥లు ఆయన పని చేశాడు. ఆయనకు ప్రధానమంత్రికి కొన్ని విషయాల్లో అభిప్రాయ భేదములు వచ్చాయి. అప్పుడు ఏమి చేశారు? ఆ మంత్రి నలభై, యాభై సం॥లు కాంగ్రెస్‌లో ఆయన సేవ చేశారు. కాని ఇప్పుడు ఏమి చేయబడ్డాడు? ఆయన్ను అంతటిలోనుండి తీసివేశారు. కాబినెట్... మంత్రి వర్గము నుండి మాత్రమే కాదు, కాంగ్రెస్‌లో సాధారణమైన ఒక సభ్యుడు కూడా కాదు. కాంగ్రెస్‌లో ఒక వర్కింగ్ కమిటీ మెంబర్ గా కూడా తీసివేశారు.

**103.** కాబట్టి, నేను రాజకీయాన్ని గురించి మాట్లాడడం లేదు. లోకంలో జరిగే కార్యములు ఆత్మీయ కార్యములకు ఛాయగా ఉన్నవని చెప్పుచున్నాను. ప్రకృతి యందున్న బైబిలు!

**104.** కాబట్టి, అదే విధముగా, ఎవరయినా క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క ఐక్యతలో ఉండి, దేవుని యొక్క హెచ్చరికకు చెవియొగ్గనటువంటి సేవకులు, విశ్వాసులు వారందరినీ బయటకు త్రోసివేయబోవుచున్నాడు. కాబట్టి, అక్కడ జరిగింది, ఇక్కడ జరిగేదానికి ఛాయగా ఉన్నది. మారుమనస్సు పొందుట మాత్రమే దేవుని యొక్క కోపాగ్నిని నిలుపుతుంది. మీ తప్పును గ్రహించి, దేవుని వద్ద పాప క్షమాపణ అడగవలెను క్షమించమని అడగండి. లేదంటే ప్రభువు నిన్ను దృశ్యం మీద నుండి తీసివేస్తాడు. ప్రభువు విషయంలో భయభక్తులుండవలెను.

**105.** క్రైస్తవ సంఘము యేసు క్రీస్తు పై నింద తీసుకొచ్చిన విధముగా, ఈ చిన్నమంద క్రీస్తు బ్రెన్‌హామ్ నామమునకు నింద తీసుకురావడానికి నేను అనుమతించను. ఏమి జరుగుతుందో చూడండి. నేను భూలోకములో బంధిస్తే అది పరలోకములో కూడా బంధింపబడుతుంది. నేను విప్పితే అది విప్పబడుతుంది. జరుగుతుందో లేదో చూడండి. అప్పుడు పాత నిబంధనలో అది జరిగిందో లేదో

చూడండి. ఇప్పుడు జరిగే ఈ సేవకు అది ఛాయగా ఉన్నది. కాబట్టి దేవుడు ఏమి చేయుచున్నాడో చూడండి. దేవుడు ఈ యొక్క వేలూరులోని చిన్న సంఘము నందు ఆయన క్రమశిక్షణ గురించి మాట్లాడుచున్నారు. ఈ అంతా ఒక చోట నుండే ప్రారంభము అవుతుంది. అదే ప్రకాశించే వెలుగు కూడా ఒక చోట నుండే ప్రకాశిస్తుంది.

**106.** అదే విధముగా, క్రీస్తు బ్రెన్‌హామును విశ్వసించే చిన్న మందగా ఉన్నప్పటికీ, మొదట ఈ వేలూరు లోని చిన్న మంద ప్రభువు యొక్క భయభక్తుల లోనికి రావలెను. కాబట్టి హెచ్చరిస్తున్నాను. వాక్య పెండ్లి కుమార్తెగా ఉండుటకు వేలూరులోని చిన్నమంద మొదటిగా రావలెను. సంఘమునకు సమయమునకు రావలెను. వేలూరులో ఉన్నవారు ఖచ్చితముగా **10** గం॥లు లోపే ఇక్కడ ఉండవలెను. లేదంటే రావద్దండడీ! దయచేసి **10** గం॥లు దాటిన తరువాత సంఘమునకు రావద్దండి.

**107.** ఇన్ని దినములుగా నేను ప్రసంగిస్తూ ఉన్నాను. ఇప్పుడు నేను సమాధానము చెప్పే సమయము వచ్చినది. లోకములో ఏదయినా ముందుగా సంఘము లోనే జరగాలి. దేవుడు ఈ లోకములో తన కార్యమును మొదలుపెట్టుటకు ముందు సంఘము లోనే తన యొక్క కార్యమును మొదలుపెట్టవలెను. ఎవరయినా సరే **10** గం॥లు దాటితే సంఘమునకు రావద్దు. దయచేసి, ఈ మాటను గుర్తుంచుకొనండి. **10** గం॥లు దాటిన తరువాత సంఘమునకు రావద్దు. వేలూరులో ఉన్నవాళ్ళు... చిత్తూరులో ఉన్నవారికి కొంచెము కృప ఉన్నది.

**108.** ఈ సంఘమును రూపొందించుట కొరకు నా యొక్క జీవితమునే త్యాగము చేసియున్నాను. నా యొక్క చదువును, నా యొక్క ఉద్యోగమును త్యాగము చేసియున్నాను. నా తల్లిదండ్రులను నేను త్యాగము చేసియున్నాను. నా చదువును, ఉద్యోగమును నేను త్యాగము చేసియున్నాను. నా తల్లిదండ్రులను నేను బలిదానము చేసి త్యాగము చేశాను. నేను, నా భార్య ఎంతగానో నలుగగొట్టబడియున్నాము. దేని కొరకు? అందరి వద్ద డబ్బు సేకరించుట కొరకు కాదు. నిజమయినటువంటి సంఘమును రూపొందించుట కొరకు.

**109.** ఈ వ్యభిచార సంతతిలో, ఈ ఎడారి వంటి క్రైస్తవ లోకములో దేవుడు

పూర్తిగా నివసించునటువంటి, దేవుడిని నిజముగా ప్రేమించు సంఘమును రూపొందించుట కొరకు, పరిశుద్ధాత్మ ద్వారా ఎవరయినా సరే రండి. లేదంటే వెళ్లిపోండి. దేనికీ ఇక రాజీపడుట లేదు. ప్రజలను భయపెట్టడము లేదు. నాకు జనముల కూటమి అవసరము లేదు. ఒక్కరు లేదా ఇద్దరు, దేవుని కొరకు నిలబడే వారు. నేను ప్రజలను భయపెట్టే లేక సంతోషపరచేటటువంటి సేవకుడిని కాను. మొదటిగా ఈ యొక్క సంఘము ప్రభువు యొక్క పరిశుద్ధత లోనికి రావలెను.

**110.** ఇక ఎవరూ అబద్ధము మాట్లాడవద్దు. ఇంటి యందు అబద్ధము మాట్లాడవద్దు. కుటుంబములో అబద్ధము మాట్లాడవద్దు. భర్త భార్య వద్ద అబద్ధము మాట్లాడవద్దు. భార్యలు భర్తల వద్ద అబద్ధము మాట్లాడవద్దు. తల్లిదండ్రుల వద్ద పిల్లలు అబద్ధము మాట్లాడవద్దు. పిల్లల వద్ద తల్లిదండ్రులు అబద్ధము మాట్లాడవద్దు. సేవకులారా! విశ్వాసుల వద్ద అబద్ధము మాట్లాడవద్దు. విశ్వాసులారా! సేవకుల వద్ద అబద్ధము మాట్లాడవద్దు.

**111.** కాబట్టి, దేవుడు సంఘమును పరిశుద్ధపరచుటకు దిగివచ్చియున్నాడు. సంఘమును పరిశుద్ధపరచుటకు!! దేవుడు రెండు వేల సం॥ల క్రితము భూమికి దిగివచ్చియున్నాడు. అది రక్షించడము కోసము. 30 సం॥ల క్రితము దేవుడు ఈ భూమి మీదికి దిగివచ్చియున్నాడు. ముద్రలను విప్పి, మనలను విమోచించుట కొరకు, ఇప్పుడు దేవుడు మరలా దిగివచ్చియున్నాడు. ఎందుకు? చిన్నమందను పరిశుద్ధపరచుట కొరకు. ఆదాము, అవ్వ కోల్పోయినటువంటి ఆ పరిశుద్ధ అంగీను పెండ్లి కుమార్తెకు ధరింపచేయుటకు. మరక లేనటువంటి సంఘమును, దోషము లేనటువంటి సంఘమును తయారు చేయుటకు. ఇది దేవుడు భూమి పైన దిగివచ్చినటువంటి సమయము. పరిశుద్ధత లేకుండా దేవుని దర్శించడం కుదరదు.

**112.** కాబట్టి, సంఘమునకు సమయమునకు రండి. అబద్ధము మాట్లాడడము నిలిపివేయండి. సమయానికి రమ్మని చెప్పాను, ఇక పైన ఎవ్వరూ అబద్ధము మాట్లాడి సంఘమునకు రావద్దు. సంఘములో ఈర్ష్య ఉండకూడదు. ఎక్కడా అబద్ధము మాట్లాడి, సంఘమునకు రాకూడదు. ఇప్పటి వరకు ఇది జరిగియుండవచ్చు. కాని తరువాత

ఏమి జరుగుతుందో నాకు తెలియదు. ఓ! దేవునితో వేళాకోళము ఆడవద్దు. ఎవరూ అబద్ధము ఆడవద్దు. దేవుడు ఏమి చేస్తాడో తెలియదు. అననీయ సప్పీరా కార్యములు జరుగుతాయని చెప్పబడియున్నది. ఇప్పటి వరకు జరుగలేదని అనుకోవద్దు. దేవుడు మరక లేనటువంటి సంఘమును రూపొందించుచున్నాడు. మీరు మరకలతో సంఘమునకు రావద్దు. దోషముతో సంఘమునకు రావద్దు.

**113.** కాబట్టి, అన్నింటికీ ముగింపు వచ్చియున్నది. ఇప్పుడు మనము ఏమి చదివియున్నాము. ఇప్పుడు "ఈ దుష్ట యుగపు దేవత" అను వర్తమానములో చదివియున్నాము. **"నీవు పరిశుద్ధ ఏదెనులో ఉండవచ్చును. నీవు పరిశుద్ధ సంఘములో ఉండవచ్చును. ఒక్క వాక్యమునయినా నీవు తప్పిపోతే, అది నీకు మరణముగా ఉన్నది."** క్రీస్తు బ్రెన్‌హాము చెప్పారా లేదా? ఓ! నీవు పరిశుద్ధ ఏదెనులో ఉండియుండవచ్చును. కాని ఒక్క వాక్యము నందు నీవు అవిశ్వాసముతో ఉన్నట్లయితే, అది నీకు మరణానికి దారి తీస్తుంది. మిగతా చిన్నమందలో ఆరంభమయ్యే దానికి ముందుగా వేలూరు చిన్న మందలో ఆరంభమవ్వవలసియున్నది. తరువాత నా మీద సణుగుకొనవద్దు. ముందుగానే హెచ్చరిస్తున్నాను. కాబట్టి ప్రభువు మారని దేవుడు. జాగ్రత్త!

**114.** కాబట్టి ఆకాను ఒక్క తప్పు చేసినందువలన, ఆయన రాళ్ళతో కొట్టబడి చంపబడ్డాడు. అననీయ సప్పీరాలు అక్కడ ఒక్క అబద్ధము మాట్లాడినందువలన, వారు చనిపోయారు.

**115. కాబట్టి, అదే పరిశుద్ధత గల దేవుడు ఆయన భూమి మీదకు దిగివచ్చియున్నాడు.** కాబట్టి, క్రీస్తు బ్రెన్‌హాము నామమునకు నిందను తీసుకుని రావద్దు. క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సేవకుడిని, క్రీస్తు బ్రెన్‌హాము యొక్క విశ్వాసిని అని చెప్పి, క్రీస్తు బ్రెన్‌హాము యొక్క నామమునకు నిందను తీసుకుని రావద్దు. జాగ్రత్తగా ఉండండి. కాబట్టి, దేవుడు ఇప్పుడు క్రియ చేయుటకు దిగివచ్చినటువంటి సమయము. ఈ రోజులలో జాగ్రత్తగా ఉండండి.

**116.** ఇదే చేతి సహాయము లేకుండా తీయబడినటువంటి రాయి దొర్లుకుంటూ

వచ్చేటటువంటి సమయము. ఆ కలలో చేతి సహాయము లేకుండా తీయబడినటువంటి ఒక గొప్ప రాయి... ఈ దినములలో ఒక దినము మీరు అరుస్తూ ఏడవబోవుచున్నారు. ఈ దినములలో ఒక దినమున, మీరు దేవుని యొక్క కృప కొరకు, ఆయన మన్నింపు కొరకు మీరు అరుస్తూ. ఏడవబోవుచున్నారు.

**117.** ఇంటికి వెళ్ళి చదవండి. ఈ యొక్క సందేశమును చదవండి. *"వెలుగును ప్రసరింపచేయు ఒకాయన ఉన్నాడు"* అను సందేశము **141, 142** పేరాలు(తమిళ్ పుస్తవము). ఈ రోజు ఇంటికి వెళ్ళిన తరువాత, అది చదవండి. ఇదే ఆ సమయము. క్రీస్తు బ్రెన్‌హామ యొక్క కళ్ళల్లో అగ్ని జ్వాలలు రగులు సమయము. మీరు దానిని చూస్తారు. ఈ దినములలో ఈ కార్యము జరుగుటను మీరు చూడబోవుచున్నారు. మీరు ఏడవబోవుచున్నారు.

**118.** అది జరుగుటకు మీకు సమయము ఇవ్వబడినది. అదే చెప్పుచున్నారు. దేవుడు సమయమునకు సమయము, సమయమునకు సమయము మిమ్మల్ని హెచ్చరిస్తూ వస్తున్నాడు. ప్రతి సమయములోను... ఆ యొక్క సమయము మీకు ఇవ్వబడినది. దేవుడు ప్రతి సమయము లోను ఆయన హెచ్చరిస్తూ ఉన్నాడు. ఎవరు హెచ్చరిస్తున్నారు? సహో॥ థామస్ కాదు. ఏ సేవకుడు కాదు. దేవుడే హెచ్చరిస్తున్నాడు. మీరు ఏడవబోవుచున్నారు. మీరు మనిషినే చూశారు. ఇన్ని దినములుగా మీరు మనిషినే చూచియున్నారు. కాని ఇప్పుడు, మనిషిలో ఉన్న దేవుడిని చూడబోవుచున్నారు. ఇన్ని దినములుగా మనిషిని చూచి మీరు హెచ్చరికను పట్టించుకొనలేదు. ఇప్పుడు దేవుని మీరు చూడబోవుచున్నారు.

**119.** ప్రతి సమయమూ దేవుడు మిమ్మల్ని హెచ్చరిస్తూ వస్తున్నాడు. ఆయన ఏమి చెప్పుచున్నారంటే, నా సొంత కుమారుడు... నా సొంత బిడ్డ.... ఎవరయినా సరే, ఆ సమయము ఇప్పుడు వచ్చియున్నది. అదే ఈ సమయము. ఆ సమయము ఉన్నది అని చెప్పమని చెప్పియున్నారు. ఆ సమయమే ఇది. అది ఈ సమయములో దేవుడు నెరవేర్చియున్నాడు. చేతి సహాయము లేకుండా తీయబడినటువంటి ఆ గొప్ప రాయి దొర్లుకుంటూ వచ్చుచున్నది.

**120.** *"వెలుగును ప్రసరింపచేయు ఒకాయన ఉన్నాడు"* అను సందేశము **138** వ పేరా నుండి. ఇది అందరూ ఇంటి వద్ద చదివే తీరవలెను. తమిళంలో ఈ యొక్క సందేశము ఉన్నది. ఆంగ్లములో కూడా ఈ యొక్క సందేశము ఉన్నది. చదివలేనివారు ఎవరినయినా చదవమని వినండి. ఈ సందేశము దీనిని నేను చదివియున్నాను. దీనిని చదవకుండా వచ్చే వారము ఎవరూ సంఘమునకు రావద్దు.

**121.** కాబట్టి, ఇన్ని దినములుగా, నేను దయతో ఉన్నాను. ఇంటి వద్ద పుస్తకము ఉంచుకుని కూడా దానిని చదవకుండా వచ్చియున్నారు. ఈ సారి దానిని చదవకుండా రావద్దు. పుస్తకము లేదా? ఎక్కడికయినా వెళ్ళి, అది చదవమని వినండి. తమిళంలో ఉన్నది. కాబట్టి, ఇది ఆ సమయము. సంభవించునటువంటి సమయము. నేను చెప్పినందుకు మాత్రమే కాదు. మీ కన్నులను దానిని చదవనివ్వండి.

**122.** అదే చెప్పుచున్నారు చూడండి. ఈ యొక్క కల దేవుడు ఆయనకు ఇచ్చియున్నాడు. కాబట్టి, తరువాత పేరా **143** ఆరాధించేటటువంటి దేవుడినే వారు పరిహాసము చేసియున్నారు. తాము ఆరాధిస్తున్నాము అని చెప్పినటువంటి దేవుడినే వారు పరిహాసము చేసియున్నారు. ఎవరు అది? చెప్పండి. ఎవరు అలా చేసినది? ఆరాధిస్తున్న దేవుడినే గేలి పరిహాసము చేసియున్నారు. ఇన్నాళ్ళుగా క్రైస్తవులు దాన్ని చేసియున్నారు. యేసు క్రీస్తుని ఆరాధిస్తూ, యేసు క్రీస్తును గేలి పరిహాసము చేసియున్నారు. యూదుల కాలములో కూడా... యెహో×వా దేవుడిని మేము ఆరాధిస్తున్నాము. కాని యెహోవా దేవుడినే గేలి పరిహాసము చేశారు. దేవుడిని తిరస్కరించారు నాశనము చేశాడు. ఇప్పుడు ఉన్నటువంటి క్రైస్తవులు, మేము యేసు క్రీస్తును ఆరాధిస్తున్నాము. అని చెప్పి, యేసు క్రీస్తును గేలి చేస్తున్నారు. యేసు క్రీస్తు వారిని తిరస్కరించారు.

**123.** ఇప్పుడు ఉన్నటువంటి చిన్నమందలో ఉన్న వారు, వాళ్ళు క్రీస్తు బ్రెన్‌హామును విశ్వసిస్తున్నారు, వాళ్ళు క్రీస్తు బ్రెన్‌హామునే గేలి చేస్తున్నారు. పరిచారకులు, విశ్వాసులు క్రీస్తు బ్రెన్‌హామునే గేలి చేస్తున్నారు. ఇంటిలో క్రీస్తు బ్రెన్‌హాము యొక్క వర్తమానములు అల్మరలో ఉన్నవి.

**124.** క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క ఫొటో పెట్టుకునియున్నారు. ఓ! మేము విమోచింపబడ్డాము. మేము ఏదెను లోనికి వచ్చియున్నాము. ఇంకా కొన్ని కార్యములలో క్రీస్తు బ్రెన్‌హామ్‌ను గేలి పరిహాసము చేయుచున్నారు. దేవుడు సహించడు. యూదులను తిరస్కరించిన దేవుడు, యూదులను తిరస్కరించిన యెహోవా, వారిని నాశనమునకు అప్పగించినటువంటి యెహోవా, యేసు క్రీస్తుగా వచ్చి క్రైస్తవులను నాశనమునకు వారిని అప్పగించియున్నాడు. అదే క్రీస్తు బ్రెన్‌హామ్ ఇప్పుడు మిమ్మల్ని తిరస్కరించి మిమ్మల్ని నాశనము చేయబోవుచున్నాడు. క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పారా లేదా చూడండి. వారు ఆరాధించినటువంటి దేవుడినే వారు గేలి చేసియున్నారు.

**125.** కాబట్టి, క్రీస్తు బ్రెన్‌హామ్‌ను ఆరాధిస్తున్నామని చెప్పి, అబద్ధము మాట్లాడితే ఏమిటి? నీవు క్రీస్తు బ్రెన్‌హామ్‌ను గేలి చేస్తున్నావు. ఆది సంఘములో అననీయ సప్పీరాలు సంఘములో విశ్వాసులని వారు చెప్పారు. కాని పేతురు దగ్గరకు వెళ్ళి వారు అబద్ధము మాట్లాడినందువలన, యేసు క్రీస్తును వారు గేలి చేసియున్నారు. దేవుడు వారిని నాశనము చేసియున్నాడు. అదే ఇప్పుడు జరుగబోవుచున్నది. అది ఎఫెసు సంఘము. ఇది మరొక ఎఫెసు సంఘము. అక్కడ దేవుని యొక్క పరిపూర్ణత ఆత్మ యొక్క ప్రథమ ఫలము కుమ్మరించబడినది. దేవుని యొక్క పరిపూర్ణత ఇప్పుడు సంఘములో కుమ్మరింపబడి, దేవుడు రక్తమాంసముల దేహముతో బయలుపరచుకొను సమయము ఇది. ఇది దేవుని కళ్ళల్లో అగ్ని జ్వాలలు రగులుచున్న సమయము. చెప్పారో లేదో చూడండి. ఆరాధించుచున్న దేవుడినే వారు గేలి పరిహాసము చేసియున్నారు.

**126.** కాబట్టి, ఆ కార్యము ఇప్పుడు ఈ యొక్క చిన్నమందలో వచ్చియున్నది. కాబట్టి, దేవుడు ఈ రోజు మాంస శరీరములో బయలుపడుటకు కారణము ఏమిటి? మరక లేనటువంటి సంఘమును రూపొందించుట కొరకు. కాబట్టి, ఇప్పుడు ఆడుకునే సమయము కాదు.

**127.** ఈ సేవలో రెండూ చూడబోవుచున్నారు. దేవుని యొక్క గొప్ప ఆశీర్వాదమును మరియు శాపమును కూడా చూడబోవుచున్నారు. ఇది చాలా భయంకరమయినటువంటి

సమయము. మిమ్మల్ని భయపెడుతున్నాను అని అనుకోవద్దండి. వాక్యములోనికి వచ్చి, ఈ గొప్ప ఆశీర్వాదమును పొందుకొనండి.

**128.** కాబట్టి ప్రియులారా! జాగ్రత్తతో ఉండండి. ఇది చాలా భయంకరమైనటువంటి సమయము. ఇప్పుడు మనము ఎక్కడ ఉన్నాము? దేవుడు పరిశుద్ధ గ్రంథములో ఉన్నటువంటి కార్యములన్నీ, మనము ఎక్కడికి వచ్చియున్నాము. ఏ సమయములో ఉన్నాము అనే దానిని తెలుసుకొనుట కొరకే, పరిశుద్ధ గ్రంథములోని కార్యములన్నీ మనకు బయలుపరచుచున్నాడు. ఈ దినములలో ఎలీషా యొక్క పరిచర్య యొక్క కార్యములను మనము చూచుచున్నాము.

**129.** 2 రాజుల గ్రంథము 2వ అధ్యాయము.

యెహోవా సుడిగాలిచేత ఏలీయాను ఆకాశమునకు ఆరోహణము చేయింపబోవు కాలమున ఏలీయాయు ఎలీషాయు కూడి గిల్గాలు నుండి వెళ్ళుచుండగా ఏలీయా యెహోవా నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి ఇక్కడనుండుమని ఎలీషాతో అనెను. ఎలీషా యెహోవా జీవము తోడు, నీ జీవము తోడు, నేను నిన్ను విడువనని చెప్పగా వారిద్దరును బేతేలునకు ప్రయాణము చేసిరి. బేతేలులో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి నేడు యెహోవా నీ యొద్ద నుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీవెరుగుదువా అని ఎలీషను అడుగగా అతడు నేనెరుగుదును, మీరు ఊరకుండుడనెను.

**130.** పరిశుద్ధ గ్రంథములో ఒక్కొక్క పేరు ఒక్కొక్క అర్థము గలదిగా ఉన్నది. అక్కడ గిల్గాలు నుండి ఎక్కడకు వస్తున్నారు. 2 వ వచనము ఏలీయా ఎలీషాతో ఏమి చెప్పుచున్నాడు. ప్రభువు నన్ను బేతేలుకు పొమ్మని సెలవిచ్చుచున్నాడు.ప్రభువు నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చుచున్నాడు గనుక నీవు ఇక్కడే ఉండుమని ఎలీషాతో అనెను. అప్పుడు ఎలీషా ఏమి చెప్పుచున్నాడు? నేను నిన్ను విడిచిపెట్టను. నేను ప్రభువు జీవము తోడు, నీ జీవము తోడు చెప్పుచున్నాను. చూచారా? ఎలీషా చెప్పుచున్నాడు. నేను నిన్ను విడువను. ప్రభువు సాక్షిగా చెప్పుచున్నాను. నీ సాక్షిగా నేను చెప్పుచున్నాను. నిన్ను విడిచిట్టను. ఇప్పుడు మన ఐక్యత అలాగే ఉండవలెను.

కాబట్టి ఈ విధముగా మన ఐక్యత ఉండవలెను.

**131.** ఒక సారి మేము లహరి ఆశ్రమములో ఉన్నప్పుడు నేను ఆ విధముగా అక్కడ ఉన్నాను. ఐక్యత కలిగి ఉన్నాను. ఎలీషా ఏలియాను పట్టుకొని ఉన్న విధముగా, నేను లహరిని పట్టుకుని ఉన్నాను. ఎందుకంటే నేను లహరి యొక్క పరిచర్యలో రక్షణ పొందియున్నాను. ఆయన సేవలోనే నేను పరిశుద్ధాత్మను పొందాను. అదే అప్పుడప్పుడు చెబుతూ ఉంటాను. మా తల్లిదండ్రులు నన్ను కని, పెంచియున్నారు. నన్ను పెద్దవాడిగా చేసియున్నారు.

**132.** నన్ను ఇంజినీరింగ్ బి. ఎస్. సి చదివించియున్నారు. కాని బ్రదర్ లహరి నన్ను దేవుని లోనికి నడిపించియున్నారు. ఈ దినమున నేను స్థాపన సంఘములో చేరకుండా ఉండునట్లుగా, ఈ దినము నేను ప్రభువుపై ఆధారపడి ఉండునట్లుగా, ఈ దినమున నేను ప్రభువుపై ఆధారపడి జీవించినది బ్రదర్. లహరి వద్ద నేను నేర్చుకున్నటువంటి కార్యము. ఈ రోజున విశ్వాస జీవితములో ప్రభువుపై ఆనుకుని జీవించుట బ్రదర్ లహరి ద్వారానే. బ్రదర్ లహరి ద్వారానే యేసు నాకు నిజమవ్వబడ్డారు. నేను క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగినప్పటికినీ, చిన్న వయస్సులో నుండే యేసు క్రీస్తు యొక్క ఉపదేశముతో నన్ను పెంచియున్నారు.

**133.** అప్పుడు **28** సం॥ల వయస్సు వరకు యేసు క్రీస్తు యొక్క చరిత్రను.. ఒక చరిత్ర, కథ లాగానే నేను చదువుచూ ఉన్నాను. చరిత్రలోని అలగ్జాండర్, బాబర్ ఆ విధముగా..అలెగ్జాండర్ అదే విధముగా యేసు క్రీస్తు పరిశుద్ధ గ్రంధములోని ఏదో ఒక కాలము నందు జీవించినటువంటి ఒక మనిషిగా నేను భావించాను. కాని బ్రదర్ లహరి యొక్క పరిచర్యలో నేను అక్కడికి వెళ్ళినప్పుడు, ఓ! నా దేవుడైన యేసు క్రీస్తును జీవము గల దేవుడు అని నేను గ్రహించుకొనియున్నాను. అప్పుడు నా దేవుడు జీవించుచున్న దేవుడు అని ఒక గ్రహింపు, ఒక వైరాగ్యము లోనికి వచ్చియున్నాను.

**134.** కాబట్టి, పరిశుద్ధ గ్రంధమును నేను ఎరుగకుండా ఉండినప్పటికినీ, ఓ! నా దేవుడయిన యేసు క్రీస్తు నిజమైన దేవుడని లోకమునకు తెలియచేయదానికి

నేను నా సర్టిఫికెట్లు చింపివేసి వచ్చియున్నాను. ఈ ఉద్దేశ్యము కొరకే నేను అన్నింటినీ త్యాగము చేసి, లోకమునకు యేసు క్రీస్తును తెలియచేయుటకు వచ్చియున్నాను. నేను నా దేవుడు, జీవము గల దేవుడు యేసు క్రీస్తు అని చెప్పుటకు వచ్చియున్నాను.

**135.** ఇప్పుడు నేను అబద్ధము చెబితే దేవుడు తెలుసుకుంటాడు. నేను దేవుని సముఖము నందు చెప్పుచున్నాను. కాని, ఈ నిమిషము వరకు ప్రభువు నన్ను కాచుకొనియున్నారు. నేను మార్గము తప్పిపోకుండా దేవుడు నన్ను చూసుకునియున్నారు. సురక్షితంగా ఉంచియున్నారు. ఓ! ఆ యొక్క సమయము వచ్చియున్నది. యేసు క్రీస్తు నిజమయిన దేవుడు అని లోకమునకు నిరూపించుట కొరకు, ఎత్తి చూపించుట కొరకు.

**136.** ఇప్పుడు ఈ యొక్క స్కెచ్ పెన్ను ఎరుపుగా ఉన్నది. నా చేతితో నేను చూపిస్తున్నది ఎరుపుగా ఉన్నది చూడండి. (సహో॥ థామస్ ఒక ఎరుపు రంగు స్కెచ్ పెన్‌ను సంఘమునకు చూపిస్తూ మాట్లాడుచున్నారు.) ఇది నేను తీసి చూపించినది ఎరుపు పెన్‌గా ఉన్నదని కనబడుచున్నది. ఈ విధముగా చూపించినపుడు నేను దీనిని రుజువుచేయుచున్నాను. ఇది ఎరుపు రంగు పెన్ అని నేను రుజువుచేయున్నాను. అదే విధముగా బ్లూ మరియు నలుపు రంగు పెన్‌లు. నేను దీనిని రుజువుచేయుచున్నాను. ఈ సమయములో ఈ పెన్‌ను మీకు చూపించిన విధముగా త్వరలో దేవుని మీకు తీసి చూపించబోవుచున్నాను.

**137.** ఓ! ఒక దేవుడున్నాడు. ఆయన యెహోవాగా బయలుపడ్డారు, యేసు క్రీస్తుగా బయలుపడ్డారు, ఈ దినములలో క్రీస్తు బ్రెన్‌హాముగా బయలుపడ్డారు. ఈ పెన్‌ను చూపించిన విధముగా... ఈ పెన్‌ను చూపించినట్లయితే ఎవరైనా నమ్మకుండా ఉంటారా? దీనిని ప్రతి ఒక్కరూ నమ్ముతారు. మీరు నన్ను ప్రేమించినా, మీరు నన్ను అసహ్యించుకున్నా, ఈ పెన్ను బ్లూ పెన్ అని నా శతృవు ఎవరయినా సరే ఇది బ్లూ పెన్, ఇది బ్లాక్ పెన్ అని చెబుతారు. అదే విధముగా నన్ను ప్రేమించే వారు, నన్ను అసహ్యించుకునే వారు, నా పగవారు కూడా ఓ! ఈ థామస్ చెప్పేటటువంటిదే నిజమైనటువంటి సత్యము అని చెప్పబోతున్నారు. ఓ! ఈ థాయస్ యొక్క దేవుడే దేవుడని చెప్పబోతున్నారు.

**138.** ఇన్ని దినములుగా దీనిని నేను వాక్యము ద్వారా చూపిస్తూ వచ్చియున్నాను. ఈ లోకమునకు క్రీస్తు బ్రెన్‌హామును ఇన్ని దినములుగా నేను వాక్యము ద్వారా తెలియచేస్తూ వచ్చాను. నా దేవుడిని లోకమునకు చూపించు సమయము వచ్చియున్నది. ఇది నా యొక్క సామర్థ్యము ద్వారా కాదు. ఇది దేవుని యొక్క ఆత్మ వలన అవుతుంది. కాబట్టి, దేవుడిని ఇప్పుడు లోకమునకు చూపించు సమయము వచ్చియున్నది. ఓ.. ఆ యొక్క సమయము వచ్చియున్నది. కాబట్టి, లోకమునకు చూపించుటకు ముందుగానే ఈ సంఘమునకు దేవుడిని చూపించబోవుచున్నాను.

**139.** కాని, నాలో ఉన్న దేవుడిని మీరు చూచినప్పుడు, నా వాక్యమును అల్పముగా తీసుకున్నవారు, నా వాక్యమును అలక్ష్యము చేసినవారు, నా వాక్యమునకు లోబడుటకు మనసు లేనటువంటివారు నా దేవుని మీరు చూచినప్పుడు దు:ఖించి ఏడవబోవుచున్నారు. అప్పుడు మిగతా చిన్న మందలో ఉన్నటువంటి వారు  భయముతో రాబోవుచున్నారు. ఓ! ఆ యొక్క సమయము, వచ్చియున్నది.

**140.** జీవము గల దేవుని నామములో నేను మిమ్మల్ని హెచ్చరించుచున్నాను. నేను మిమ్మల్ని హెచ్చరించుచున్నాను. వేలూరు చిన్నమందలో ఉన్నటువంటి వారిని నేను హెచ్చరించుచున్నాను. వాక్యము లోనికి వచ్చేయండి! వాక్యము లోనికి వచ్చేయండి! కాని దేవుడు చిన్నమందకు దృశ్యము లోనికి చూపించు సమయము వచ్చియున్నది. ఓ! నిజమయినటువంటి జీవము గల దేవుడు, నాలో ఉన్న దేవుడు. త్వరలో  నాలో ఉన్నటువంటి దేవుడిని మీరు చూడబోవుచున్నారు. నాతో కూడా ఉన్న దేవుడిని మీరు చూడబోవుచున్నారు. ఈ విధముగా అరుస్తున్నాడని మీరు అనుకోవద్దు.

**141.** ఆ రోజు పేతురు తో ఉన్న దేవుడిని ప్రజలు చూచియున్నారు. ఇప్పుడు ఈ సేవకుడయిన నాలో ఉన్నటువంటి దేవుడిని చూడబోవుచున్నారు. అప్పుడు చిన్నమంద వణుకుతో రాబోవుచున్నది. కాబట్టి, దేవునితో ఆడుకోవద్దు. కాబట్టి, చెప్పిన కార్యములు.. సంఘమునకు సమయమునకు రండి. లేదంటే రావద్దండి. అబద్ధము మాట్లాడవద్దండి. అబద్ధము మాట్లాడారా? ప్రభువు ముందు ఒప్పుకుని పరిశుద్ధాత్మను పొందుకుని సంఘమునకు రండి. అబద్ధము మాట్లాడి, మరకతో రావద్దు.

**142.** ఎవరయినా సరే అబద్ధము మాట్లాడి, లోపలికి రావద్దు. కాబట్టి, నేను కాదు. దేవుడు మరక లేనటువంటి సంఘమును రూపొందించుచున్నాడు. ఇన్ని దినములుగా సంఘమును రూపొందించుచూ వచ్చుచున్నాడు. ఇప్పుడే సంఘములో ఉన్నటువంటి మరకను తొలగించుచున్నాడు. ఆ మరకతో రావద్దు. జాగ్రత్తగా ఉండండి.

**143.** ఇక్కడ మనము చూస్తున్నాము. ఏలియా, ఎలీషా ఇద్దరూ వచ్చుచున్నారు. ఓ! ఎలీషా ఆ ఏలియాతో కలిగియున్నటువంటి ఐక్యత. ఏలియా వెళ్ళునటువంటి సమయము వచ్చియున్నది. ఎలీషా ఏలియాతో అనుకునియున్నాడు. నేను ఈ విధముగా నేను ఖచ్చితముగా ఉన్నాను. నా పరిచర్య ముగించబడినది. నేను పరలోకము వెళు ్ళనటువంటి సమయము వచ్చియున్నది. అక్కడ ఏలియా ఎలీషాను విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. నాతో నిజముగా, ఉత్తమముగా ఉన్న ప్రజలను నేను తీసుకువెళ్ళబోవుచున్నాను. ఎలీషా ఏలియాతో అంటిపెట్టుకొనియున్న విధముగా, ఈ చివరి కాల సేవకునితో మీరు అంటిపెట్టుకునియుండండి.

**144.** ఎలా అంటిపెట్టుకొనియుండుట? చెప్పిన ప్రతి వాక్యమును మీరు అంగీకరించుట ద్వారా, హృదయములో ఈ యొక్క వాక్యమును అంగీకరించుట ద్వారా, హృదయములో ఎటువంటి చేదు లేకుండా మిమ్మల్ని కాచుకొను విధముగా, ఈ విధముగా అంటిపెట్టుకొనవలెను. మీరు నన్ను అంటిపెట్టుకొనియుండుట ద్వారాక్రీస్తు బ్రెన్‌హామును అంటిపెట్టుకొనియుండగలరు. నా వాక్యమును అంగీకరించుట ద్వారా క్రీస్తు బ్రెన్‌హాము యొక్క వాక్యమును అంగీకరించగలరు. నా వాక్యము ద్వారా క్రీస్తు బ్రెన్‌హామును మీరు అంటిపెట్టుకొనియుండగలుగుతారు. నేను చెప్పునది సత్యమా కాదా అన్నది మీరు పరిశీలించి చూడండి.

**145.** ఈ సమయములో ఒక కార్యమును మీ ముందు ఉంచుటకు ఇష్టపడుచున్నాను. *"ఆయన వాక్యమును రుజువుచేయుట"* ఆంగ్ల వర్తమానములో **48** వ పేరా " ఆ దినములలో మనుష్య కుమారుడు బయలుపరచబడును." ఏ దినములలో .. ఈ దినములలో, ఏమి జరుగబోవుచున్నది? ఏమి

బయలుపరచబడుతుంది? ఇప్పుడు నేను ఏమి చదివియున్నాను? ఈ దినములలో మనుష్య కుమారుడు బయలుపరచబడును.

**146.** నేను చెప్పునది జాగ్రత్తగా వినండి. వ్రాయడము కూడా నిలిపివేసి జాగ్రత్తగా వినండి. నేను చెప్పేది దయచేసి అర్ధము చేసుకోండి. ఊరికే కూర్చొని వినడము కాదు, మీరు జాగ్రత్తగా అర్ధము చేసుకొనండి. నేను మీ సహోదరుడిగా ఉన్నాను. చెప్పేది అర్ధము కాలేదా? దయచేసి లేచి నిలబడండి. మీ చేయి పైకి లేపండి. ఓ సహోదరుడా! నాకు సరిగ్గా అర్ధము కాలేదు. పాఠశాలలో ఈ విధముగానే చేస్తారు. సర్! నాకు సరిగ్గా అర్ధము కాలేదని చెబుతారు. దయచేసి మరలా ఒకసారి వివరించండి అని చెబుతారు. అదే ముఖ్యము. ఊరికే వచ్చి కూర్చొని వెళ్ళిపోవద్దు. మీరు అర్ధము చేసుకోవాలి.

**147.** కాబట్టి, ఈ రోజు మనుష్య కుమారుడు బయలుపరచబడును. మనుష్య కుమారుడు బయలుపరచబడును. మనుష్య కుమారుడు ఎవరు? క్రీస్తు బ్రెన్‌హామ్. ఆయన బయలుపరచబడును. ఈ దినములలో క్రీస్తు బ్రెన్‌హామ్ ఏ విధముగా బయలుపరచబడును? ఎందుకు బయలుపరచుకొనుచున్నాడు? సంఘము తలరాయితో కలుపబడుట కొరకు. మనుష్యకుమారుడు ఎందుకు బయలుపరచుకొనుచున్నాడు? తలరాయితో కలుపబడుట కొరకు.

**148.** *“ఆయన వాక్యమును రుజువు చేయుట”* అను వర్తమానము తమిళం లోను, ఆంగ్లము లోను అందరి దగ్గర ఉన్నది. ఇంటికి వెళ్ళి చదవండి. పరిశుద్ధాత్మ ఇక్కడ వివరించుచున్నప్పుడు, జాగ్రత్తగా వినండి. యేసు క్రీస్తు వచ్చి, పిల్లలారా! మీరు నా మాట అర్ధము చేసుకుంటున్నారా? అని మిమ్మల్ని అడిగియున్నారు. అదే యేసు క్రీస్తు ఈ దినమున పరిశుద్ధాత్మ రూపములో వచ్చి, మీ వద్ద పిల్లలారా! నేను చెప్పునది మీకు అర్ధము అవుచున్నదా? అని మిమ్మల్ని అడుగుచున్నాడు. కాబట్టి, మనుష్య కుమారుడు ఏ విధముగా బయలుపరచుకొనుచున్నాడు? ఎందుకు బయలుపరచుకొనుచున్నాడు? మనము తలరాయితో కలుపబడుట కొరకు.

**149.** ఈ రోజున మనము తలరాయితో కలుపబడుచున్నప్పుడు ఏమి

జరుగుచున్నది? పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారునితో కలుపబడుచున్నది. పెండ్లి కుమార్తె పెండ్లి కుమారునితో కలుపబడుట అంటే, అది ఏమిటి? ఒక యువతి ఒక యువకుడు కలుపబడుట అంటే ఏమిటి? వివాహము. పెండ్లి కుమార్తె యొక్క వివాహము. ఈ విధముగా పెండ్లి కుమారుని యొక్క పిలుపు ఉన్నది. ఏ విధముగా ఆ యొక్క పిలుపును ఇచ్చుచున్నాడు. మనుష్య కుమారుడు....

**150.** మనుష్య కుమారుడు ఎవరు? క్రీస్తు బ్రెన్‌హామ. ఇప్పుడు ఆయన వాక్య ప్రకారముగా ఎక్కడ ఉన్నారు? దేవుని యొక్క సింహాసనముపై ఆసీనుడైయున్నాడు. కాని మనుష్య కుమారుడు ఏ విధముగా బయలుపరచబడుచున్నాడు. ఇది చెప్పియున్నారు. పరలోకమునకు ఎత్తబడినటువంటి మనుష్య కుమారుడు దిగి వచ్చుచున్నాడు. అర్ధమగుచున్నదా? *"నేను ఈ మార్గము గుండా మరలా ప్రయాణించెదను"* మనుష్య కుమారుడు ఆయన దిగివచ్చుచున్నాడు. ఇది ఎంతో ఆత్మీయ కార్యముగా జరుగుచున్నది. పరలోకమునకు ఎత్తబడినటువంటి క్రీస్తు బ్రెన్‌హామ దిగి వచ్చుచున్నాడు. ఆయన మనుష్య శరీరములో బయలుపరచబడి, క్రీస్తు బ్రెన్‌హాముగా ఎత్తబడినటువంటి ఆయన ఇక్కడ మాంస శరీరములో బయలుపరచబడుచున్నాడు.

**151.** అర్ధమగుచున్నదా? మనుష్య కుమారుడు క్రీస్తు బ్రెన్‌హామ దిగివచ్చుచున్నాడు. ఇప్పుడు ఆయన్ను మనము చూడలేము. కాని, ఆయన మరొక శరీరము ద్వారా బయలుపరచుకొని, ఆయన ద్వారా మాట్లాడి, ఆయన యొక్క వాక్యమును అంగీకరించినప్పుడు, ఆయనతో ఐక్యత పొందినప్పుడు, పెండ్లి కుమార్తెను ఏమి చేయుచున్నాడు? ఇక్కడున్నటువంటి మనుష్య కుమారుడయిన క్రీస్తు బ్రెన్‌హాముతో ఐక్యపరచుచున్నాడు. నా వాక్యమును అంగీకరించి, నాతో ఐక్యత పొందినప్పుడు, నేను మాట్లాడుట కాదు, మనుష్య కుమారుడు నా ద్వారా బయలుపరచుకొని నా ద్వారా మాట్లాడుచున్నాడు. దీనిని అంగీకరించినపుడు, మీరు క్రీస్తు బ్రెన్‌హాముతో ఐక్యత పొందుచున్నారు.

**152.** వధువు యొక్క అదృశ్యమైన ఐక్యత! మీరు కూర్చొని నాతో ఐక్యత

పొందుచున్నారు. మీరు నా వాక్యమును అంగీకరించి, నాతో ఐక్యత పొందడము లేదు. క్రీస్తు బ్రెన్‌హామ్‌తో ఐక్యత పొందుచున్నారు. క్రీస్తు బ్రెన్‌హామే మనుష్య కుమారుడు. ఆయన ఈ దినములలో, ఆయన్ను బయలుపరచుకొనుట కొరకు, వేరొక మనుష్యుని యొక్క శరీరములో బయలుపరచుకొని ఆయనే మాట్లాడుచున్నాడు. కాబట్టి, అది అంగీకరించినపుడు ఆయన మీతో ఐక్యత పొందుచున్నాడు. సంఘము వాక్యముగా ఉండవలెను. ఆయన వాక్యము రెండూ ఒక్కటిగా కలుపబడుచున్నవి. ఆ విధముగా చేయుటకు, ఈ రెండూ కలుపబడుటకు, మనుష్య కుమారుడే బయలుపడవలసినదిగా ఉన్నది.

**153.** సాధారణమైన ఒక బోధకుడు కాదు... నేను ఏమి చెప్పుచున్నానో మీరు అర్ధము చేసుకొనగలుగుచున్నారా? ఇది మనుష్య కుమారుడు యేసు క్రీస్తు. మనలో యేసు క్రీస్తు మాంస శరీరములో బయలుపడతారు. ఆయన మాంస శరీరములో బయలుపరచబడి, తన వాక్యమును ఆయన రుజువు చేస్తారు. ఆయన మాంస శరీరములో బయలుపడి ఏమి చేస్తారు? ఆయన వాక్యమును రుజువు చేస్తారు. ఆయన తన వాక్యమును రుజువు చేస్తారు.

**154.** చెప్పేది అర్ధమగుచున్నదా? మాంస శరీరములో ఎందుకు బయలుపరచుకొనుచున్నాడు? ఆయన యొక్క వాక్యమును రుజువు చేయుట కొరకు. రుజువు చేసేది ఎవరు? ఆయనే రుజువు చేయుచున్నారు. ఏ విధముగా? ఆయన ఇక్కడకు వచ్చుచున్నారు ఆయన్ను మనము చూడలేము. ఆయన వాక్యమును రుజువు చేయుటకు వచ్చుచున్నారు. బ్రదర్ థామస్ రుజువు చేయడం లేదు. బ్రదర్ థామస్ రుజువు చేయలేరు. ఆయనే (దేవుడే) రుజువు చేయగలరు. ఆయనే తనను బయలుపరచుకొనగలడు. ఆయనే మనుష్య కుమారుడు.

**155.** కాబట్టి, ఆయన ఏమి చేయుచున్నారు. ఈ లోకమునకు ఆయన తనను చూపించుకొనలేరు. కాని, ఆయన తనను బయలుపరచుకొనవలెను. తనను బయలుపాటుగా చూపించుకొనలేడు. కాని, ఆయన్ను బయలుపరచవలెను. ఆయనే అది బయలుపరచవలెను. వేరే ఏ మనిషీ కూడా

బయలుపరచలేదు. కాబట్టి, ఏమి చేయుచున్నారు?

**110.** ఒక మనుష్యుని తెలుసుకొని, అతనిని ఆయనకు పూర్తిగా అప్పగించుకొనునట్లుగా రూపొందించి, ఆయనను మహోన్నత కళాఖండముగా చేసి, ఆయనలో తనను కుమ్మరించుకొని, ఆయన యొక్క ఆత్మను అతనిలో ఉంచి, ఆయన ఏమి మాట్లాడుచున్నాడో దానిని ఆ మహోన్నత కళాఖండము (మాస్టర్ పీస్) ద్వారా మాట్లాడుచున్నాడు. ఆ మహోన్నత కళాఖండము మాట్లాడినప్పుడు, మనుష్య కుమారుడే తనను ఆయన మూలముగా బయలుపరచుకొనుచున్నాడు. (టేపు అసంపూర్తిగా ఆగినది)